




నల్లగొండ
# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 6 , జూన్ 2023 | 16 పేజీలు


అమలుకు నోచని ప్రభుత్వ

# హామీలు

- కొనసాగుతున్న రేషన్ డీలర్ల సమ్మె
- గౌరవ వేతనం రూ. 30 వేలు ఇవ్వాలి
- కమీషన్ పెంపునకు డిమాండ్
- స్తంభించిన ప్రజా పంపిణీ వ్యవస్థ

ప్రభాతవార్త, సూర్యాపేట : సంవత్సరాలుగా దేశంలో ఆహార ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కోసం ప్రభుత్వ విధానంలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పిడిఎస్) ఒక ముఖ్యమైన భాగమైంది. ప్రజా పంపిణీ వ్యవస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాధ్యత కింద నిర్వహించబడుతుంది. 1960లో తీవ్రమైన ఆహార కొరత నుండి ఈ వ్యవస్థ ఉద్భవించింది. 1970 నుండి 1980 మధ్య కాలంలో పేదరికం అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డులు కలిగిన వారందరికీ రేషన్ షాపుల ద్వారా బియ్యం, పంచదార, గోధుమలు, పామాయిల్ పంపిణీ చేస్తారు. రాను రాను ప్రజా పంపిణీ వ్యవస్థ నీరుగారింది. ప్రస్తుతం చౌకధరల దుకాణాల నుండి ఒక బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది. మిగిలిన నిత్యావసర వస్తువుల పంపిణీకి ఎప్పుడో మంగళం పాడారు. బియ్యం పంపిణీతోనే రేషన్ డీలర్లు తమ భాధ్యతలను

2లో...

## మూసి ప్రాజెక్టు
# క్రస్ట్ గేట్ ఎత్తివేత


ప్రాజెక్టు ఒక క్రస్ట్ గేట్ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు

కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 645 అడుగులకు చేరువ అప్రమత్తమైన అధికారులు 3 నెంబర్ క్రస్ట్ గేట్ అరఫీట్‌మేర పైకి ఎత్తి 330 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు.

644.60 అడుగులకు చేరిన ప్రస్తుత నీటిమట్టం



ప్రస్తుతం: ఇన్‌ఫ్లో: 243.16 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో: 88.17 క్యూసెక్కులు
పూర్తిస్థాయి నీటిమట్టం : 645 ఫీట్లు
ప్రస్తుత నీటి మట్టం : 644.60 ఫీట్లు
పూర్తిస్థాయి సామర్థ్యం : 4.46 టిఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం : 4.36 టిఎంసీలు గా నమోదైందని మూసి ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్

# దొంగతనమా...
# సిబ్బంది చేతివాటమా...?



- సహకార బ్యాంక్‌లో 8లక్షల నగదు మాయం
- వివరాలు సేకరించిన క్లూస్ టీం... విచారిస్తున్న పోలీసులు

గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త : మండలంలోని కీతవారిగూడెంలో సహకారబ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు 8లక్షల రూపాయల బెండల్ మాయమైంది.బ్యాంక్ వెనుక గదిలో ఉన్న కిటికి చువ్వలు తొలగించి ఉన్నాయి. దీంతో గుర్తుతెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం బ్యాంక్ క్యాషియర్ లాకర్ నుంచి తెచ్చిన 8లక్షల రూపాయలు క్యాష్ కౌంటర్‌లో ఉంచి బ్యాంక్‌కు తాళాలు వేసి వెళ్లిపోయారు.



2లో..

## దండుమల్కాపురంలో
# నేడు మంత్రి కేటీఆర్ పర్యటన



2లో...

# అమలుకు నోచని ప్రభుత్వ హామీలు

మొదటి పేజీ తరువాయి

సరిపెట్టుకుంటున్నారు. ఎలాంటి ప్రయోజనం కలగకపోగా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నామని రేషన్ డీలర్లు అంటున్నారు. ప్రభుత్వ దృష్టికి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినప్పటికీ చర్చలు జరిపి హామీ ఇవ్వడం తప్ప ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదని పలువురు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 3న రేషన్ డీలర్లు నిరవధిక సమ్మెకు దిగారు. సోమవారం నాటికి సమ్మె మూడవ రోజుకు చేరింది. న్యాయమైన 22 డిమాండ్లు పరిశీలించి పరిష్కరించాలని, ఏప్రిల్ మోదటి వారంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చారు. ఆ తరువాత దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో జూన్ 5 నుండి నిరవధిక సమ్మె చేపడతామని ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. ఈ క్రమంలో మే 22న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు చర్చలు జరిపారు. 22 డిమాండ్లలో 20 డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గౌరవ వేతనం, కమీషన్ విషయమై తరువాత ఆలోచిస్తామన్నారు. జూన్ 2 వరకు సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ అమలు జరగకపోవడంతో జూన్ 3 నుండి నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో ప్రజా పంపిణీ వ్యవస్థ స్తంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో నిమగ్నం కావడంతో రేషన్ డీలర్ల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రతి నెలా 1వ తేదీ నుండా 15వ తేదీ వరకు డీలర్లు బియ్యం పంపిణీ చేస్తారు. గత ఐదు రోజులుగా సమ్మె కారణంగా బియ్యం పంపిణీ నిలిచిపోయింది. సమస్య ఇప్పట్లో పరిష్కారమయ్యే సూచనలు కనిపించడం లేదు. సూర్యాపేట జిల్లాలో 610 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. గౌరవ వేతనం నెలకు రూ. 30 వేలు ఇవ్వాలని డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. కమీషన్ కి వ్వింటాకు ప్రస్తుతం రూ. 70 మాత్రమే చెల్లిస్తున్నందున రూ. 300లకు పెంచాలన్నారు. తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో కమీషన్ కి వ్వింటాకు రూ. 250 నుండి 300 వరకు ఇస్తున్నందున తెలంగాణలో కూడా అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం చెల్లించే కమీషన్ కూడా సక్రమంగా అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. గౌరవ వేతనం రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి. ప్రస్తుతం బియ్యానికే పరిమితమైన ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైన క్రమంలో కనీస గౌరవ వేతనం ఇవ్వడంతో పాటు కమీషన్ పెంచకపోతే ఏళ్ల తరబడి రేషన్ షాపులపై ఆధారపడిన తమ పరిస్థితి ఏమిటని పలువురు డీలర్లు వాపోతున్నారు. రూ. 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, శాశ్వత ఆథరైజేషన్ ఇవ్వాలని, ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వేబ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, కారుణ్య నియామకాలు 50 సంవత్సరాలకు పెంచాలని, నిత్యావసర సరుకులన్నీ పంపిణీ చేయాలని, చనిపోయిన డీలర్ దహన సంస్కారాలకు రూ. 50 వేలు ఇవ్వాలని, డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, గన్నీ సంచులకు రూ. 28 పెంచాలని, విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులు కల్పించాలని, తాత్కాలిక ప్రాతిపదికకపై పనిచేస్తున్న డీలర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లన్నీ పరిష్కరించాలని డీలర్లు కోరుతున్నారు. లేని పక్షంలో సమ్మెను ఆపే ప్రసక్తే లేదంటున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించింది. మహిళా సంఘాల సభ్యులతో రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టే దిశగా యోచిస్తుంది. తమను కాదని ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం దృష్టిసారిస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని పలువురు డీలర్లు అంటున్నారు. ఇప్పటికైనా సానుకూల దృక్పథంతో ఆలోచించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దొంగతనమా... సిబ్బంది చేతివాటమా...?



మొదటి పేజీ తరువాయి

గమనించిన క్యాషియర్ బ్యాంక్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. తెరిచి ఉంచిన క్యాష్ కౌంటర్ నుంచి 8లక్షల రూపాయల బెండల్ ఒకటి మాయమైంది. ఇతర సొరుగులలో ఉన్న రెండువేల రూపాయల నోట్లు, 5వందల రూపాయల నోట్లు అలాగే ఉన్నాయి. ఇవి కూడా సుమారు లక్షకు పైగా ఉన్నాయి. కాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కేవలం 8లక్షల రూపాయల బెండల్ మాత్రమే తీసుకె ళ్లడం పలు అనుమానాలకు తావిస్తుంది. కిటికి తలుపులు కూడా వేయకపోవడంతో అడ్డంగా ఉన్న చువ్వలను తొలగించి దానిలోంచి వచ్చినట్లుగా ఆనవాల్లు ఉన్నా యి. అయితే కిటికి చువ్వలు తొలగించిన సమయంలో గొడలకు, కిటికి చెక్కలకు ఎలాంటి గీతలుకాని దొబ్బలంగాని కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. శనివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం బ్యాంక్‌కు తాళాలువేసి వెళ్లిపోయారు. అయితే భద్రత కలిగివున్న లాకర్ నుంచి 8లక్షల రూపాయలు సాదారణంగా ఉపయోగించే క్యాష్ కౌంటర్‌కి ఎందుకు తీసుకొచ్చినట్లు.......? ఆరోజు రైతులకు నగదు ఇచ్చేది కూడా లేదని తెలస్తుంది. అయినా క్యాష్ తీసుకురావడానికి కారణాలు తెలియాల్సివుంది. దీంతోపాటు కేవలం 8లక్షల బెండల్ ఒక్కటే తీసు కెళ్లడం, ఇంకా అందులో లక్షకు పైగా విడివిడిగా నోట్లు ఉన్నప్పటికి ఎందుకు తీసుకెళ్లలేదు అనే విషయం పలు సందేహాలను రేకెత్తిస్తున్నాయి. క్యాష్ కౌంటర్‌కు ఉన్న సొరుగు తాళం వేసినప్పటికి సులభంగా కిందికి అని లాగితే క్యాష్ సొరుగు బయటకు వస్తున్న విషయం పోలీసులు గమనించారు. ప్రతిరోజు క్యాష్‌ను లాకర్ లో పెట్టి వెళ్లేవారు. శనివారం క్యాష్ కౌంటర్‌లోనే క్యాష్ ఉంచి వెళ్లారు. క్యాష్ కౌంటర్‌లో క్యాష్ ఉంచి మరిచిపోయిన రోజే దొంగతనం ఎలా జరిగిందనేది ప్రశ్న తలెత్తుతుంది. జరిగిన సంఘటనపై సమాచారం అందగానే గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి సిబ్బందితో బ్యాంక్‌కు వెళ్లి పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి వివరాలు సేకరించింది.

సిసి కెమెరాలు లేవు : సహకార బ్యాంక్ రైతులతో నగదు లావాదేవిలు నిర్వహిస్తున్నప్పటికి బ్యాంక్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ లేకపోవడంతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయలేదని బ్యాంక్ సిబ్బంది పేర్కొనడం గమనార్హం.

ఈవిషయంపై గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా బ్యాంక్‌లో 8లక్షలు మాయమైన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈసంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని, సంఘటనపై పలు అనుమానాలున్నాయని వివిధ కోణాల్లో విచారణ జరుపుతన్నట్లు తెలిపారు. గతంలో పలుసార్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినపప్టటికి సిసి కెమెరాలు పెట్టలేదని తెలిపారు.

# దండుమల్కాపురంలో నేడు మంత్రి కేటీఆర్ పర్యటన



**చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన 50కి పైగా పరిశ్రమలను మంగళవారం ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, గ్రీన్ ఇండస్ట్రీయల్ అధికారులతో కలిసి మంత్రి కేటిఆర్ పర్యటన ఏర్పాట్లను సందర్శించి పరిశీలించారు. పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన బొమ్మల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మూలంగా సుమారు 35 వేల మంది యువతకు ఉపాది లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, కర్నాటి వెంకటేశం, చౌటుప్పల్ తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఇతర అధికారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



# విద్యుత్ రంగంలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానం: గుత్తా సుఖేందర్‌రెడ్డి

## తెలంగాణ హయంలోనే 24గంటల ఉచిత విద్యుత్ : ఎమ్మెల్యే భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం, జూన్ 5 ప్రభాతవార్త :** విద్యుత్‌రంగంలో కెసిఆర్ పాలనలో అద్భుతతీరిలో పురోగతి సాధించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందని తెలంగాణశాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీమన్నారాయణఫంక్షన్‌హాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ విద్యుత్ ప్రగతి సమావేశం డిఈ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. అనంతరం సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ 24గంటల పాటు అందిస్తున్నారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి పథకంలో నడిపించేందుకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణకు ముందు 7700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉండగా నేడు 18 వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో అభివృద్ధి పథకంలో ముందు సాగుతుందన్నారు. 27వేల కోట్లు వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలోనే తెలంగాణ రాష్ట్రంగా ఉందన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ఇవ్వడంతో పాటు విద్యుత్ ప్రగతి ఎంతోగానో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అద్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎడిఎ పోరెడ్డి నాగమణి, విద్యుత్ ఎస్ఈ చంద్రమోహన్, జెడ్‌ఫ్లోర్‌లీడర్ రాంరెడ్డి, జిల్లా కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలునాయక్, నందినిరవితేజ, జడ్‌పిటి సభ్యురాలు లలితాహతిరామ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), గుడిపాటి శ్రీనివాస్, పయిడిమర్రి సురేష్, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జానయ్య, అజ్మీరా దేవిక,విద్యుత్ ఎఇ వెంకట్‌రెడ్డి, దైద శ్రీకాంత్, విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, నాయకులు యాదగిరిరెడ్డి, ఏడుకొండల్, పునాటి లక్ష్మినారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, ఎస్‌సి ఉద్యోగుల సంఘం నాయకులు మాడ్గుల శ్రీనివాస్, సర్పంచ్ లలితాసక్రునాయక్, మదార్‌బాబా, వేణుగోపాల్‌రావు, ఖాదర్, అమృతం సత్యం, మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిశాఖల అధికార సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్ ఉప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుదుత్పత్తిలో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ

కోదాడ రూరల్, జూన్ 5 ప్రభాతవార్త

అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక మేళ్లచెరువు కాశీ నాథం ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అరవై ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వం విద్యుత్ సమస్యను పరిష్క రించలేదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాల కులు ఎద్దేవా చేశారన్నారు. వారి అంచనాలను తలకిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందన్నారు. వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.



సౌర విద్యుదుత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడే నాటికి స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం మెగావాట్లకు పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు సోలార్ పవర్ ఉత్పత్తి తక్కువ మెగావాట్లు మాత్రమే ఉండగా నేడు అది 5741 మెగావాట్లకు పెరిగిందన్నారు. ఉత్పత్తితో పాటు సరఫరాను కూడా మెరుగు పర్చడంలో తెలంగాణ విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధించాయన్నారు. రూ. 22,502 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, కొత్త లైన్ల నిర్మాణం చేపట్టడంతో పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్త పవర్ స్టేషన్లను నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్మించిన 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఉత్పత్తి ప్రారంభ మైందని, 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో టీఎస్ జెన్‌కో దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణం తుది దశకు చేరిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎంపిపిలు, జడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని సర్పంచ్ మండడి వీరమ్మ రంగారెడ్డి, ఎంపిటిసి జానకమ్మ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమ కరపత్రాలు, గోడపత్రికలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు




పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్త అనంతరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మంజుల, త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధం వెంకటేశ్వర్లు, గంధం కృష్ణయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఎస్పీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఆదివారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని కోదాడ నియోజకవర్గ కార్యదర్శి కలకొండ భరత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నందిగామ అశోక్, ఉపాధ్యక్షులు కలకొండ శేఖర్, ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్, కార్యదర్శి కాంపాటి ఉపేందర్, కోశాధికారి అల్లి శ్రీను, బివిఎఫ్ కన్వీనర్‌గా మేళ్లచెరువు పవన్, కోకన్వీనర్‌గా బొజ్జ సురేష్, బూత్ ఇంచార్జిగా బచ్చలకూరి సురేష్, బూత్ కోఇంచార్జిగా మేళ్లచెరువు మురళిను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, రాంబాబు, విజయ్, తిరుపతయ్య, వీరగోపి, మధు, సాయి, వెంకట్, అన్వేష్, కిరణ్, నాగమురళి, అఖిల్, సురేష్, నాగరాజు, ధోని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ అనిల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త

అనంతగిరి ఎస్ఐగా అనిల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఐలయ్య అనిల్‌రెడ్డికి బాధ్యతలను అప్పగించారు. కేతేపల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌రెడ్డి ఇటీవల బదిలీపై అనంతగిరి స్టేషన్‌కు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతలకు పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




# మూడవ రోజుకు చేరిన డీలర్ల సమ్మె

నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్లు చేపట్టిన సమ్మె సోమవారం మూడవ రోజుకు చేరింది. బియ్యం పంపిణీ నిలిపివేశారు. ప్రజలు బియ్యం కోసం రేషన్ దుకాణాల వద్దకు వెళ్లగా సమ్మెలో ఉన్నట్లు డీలర్లు సమాధానం ఇస్తున్నారు. గౌరవ వేతనం ఇవ్వాలని, కమీషన్ పెంచి నెలవారీగా చెల్లించాలని తదితర సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ

నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల – 2కు దాత ముందుకు వచ్చి సోమవారం క్రీడా సామాగ్రిని బహుకరించారు. గ్రామానికి చెందిన వాసికర్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన మనవరాలు వాసికర్ల విహారి రూ. 2.50 లక్షలు విలువ చేసే క్రీడా సామాగ్రిని అందజేశారు. జారుడు బల్ల, ఊయల, తూగుడు బల్ల, నిచ్చెన, కంప్యూటర్ డెస్క్ టాప్, ప్రింటర్ బహుకరించారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాంబాబు, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ లక్ష్మీవీణ భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు సుజాత, యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు జ్యోతి, వెంకన్న, సిఆర్‌పి గోవర్ధన్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ర్యాలీ

నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని సిరిపురంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. చదువుకుంటే భవిష్యత్ బాగుంటుందని సూచించారు. బాల కార్మికులు పనులకు వెళ్లకుండా బడిబాట పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట ర్యాలీలు చేపట్టారు.

# అంగన్‌వాడీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

మునగాల, జూన్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4 ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సీమంతం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పండ్లు, పోషక విలువలతో కలిగిన ఆహారం, నూతన వస్త్రాలను అందించి సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జి. సంధ్యారాణి, ఆయాలు రేష్మ, గర్భిణీలు పాల్గొన్నారు.



# మృత్యువాత పడుతున్న గేదెలు

మునగాల, జూన్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గేదెలు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నాయి. వేసవి కాలంలో గేదెలను మేత కోసం బయటకు వదలడంతో జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో వెళ్తున్న గేదెలను గుర్తించలేని వాహనదారులు ఢీకొట్టడంతో గేదెలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో పశు యజమానులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఇటీవల సుమారు 100 వరకు గేదెలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడడం బాధాకరం. ఒక్కొక్క గేదె విలువ వేల రూపాయల్లో ఉండడంతో పశు పెంపకందారులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పాడిని కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పశువులు మృతి చెందడంతో పాటు వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడి విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఇప్పటికైనా పశు పెంపకందారులు గేదెలను మేతకు పంపే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ట్యాగ్ ఆధారంగా పశు యజయమానికి అప్పగించిన గ్రామస్తులు

మునగాల, జూన్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురంలో ఇటీవల మేతకు వెళ్లిన గేదె తిరిగి ఇంటికి చేరకుండా అడవిలో ఈనడంతో గ్రామస్తులు పశు యజమానికి అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముకుందాపురంలో మునగాలకు చెందిన జి. యాదయ్యకు చెందిన గేదె మేత కోసం వెళ్లి సోమవారం పంట పొలాల్లో ఈనింది. విషయాన్ని గమనించిన రైతులు గేదె చెవికి ఉన్న ఆధార్ ట్యాగ్ ఆధారంగా వెటర్నరీ సిబ్బంది సహకారంతో సమాచారం తెలుసుకుని సంబంధిత పశు యజమానికి గేదె, దూడను అప్పగించారు. దీంతో పశు యజమాని వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

సూర్యాపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త

అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌ను కుదించి వేస్తుందని తెలంగణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, బికేఎంయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెమిడాల రాజు, ధూళిపాల ధనుంజయనాయుడు, డిబిఎస్‌యు జిల్లా ఇంచార్జి దాసరి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యంత్రాలు రావడంతో వ్యవసాయ కార్మికులకు వ్యవసాయంలో పని దొరకడం లేదని ఉపాధి హామీ పైనే వ్యవసాయ కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి వారి జీవితాలను నాశనం చేస్తూ ఉపాధిని రద్దు చేస్తూ వ్యవసాయ కార్మికులు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం దాపురించిందన్నారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. జిల్లాలో రూ. 11 కోట్లకు పైగా ఉపాధి కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మొబైల్ మానిటరింగ్ సిస్టం వల్ల ఉపాధి కూలీలు



రెండు పూటలా ఫోటోలు అప్‌లోడ్ చేయాలని నిబంధనలు పెట్టడం మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజు వారీ రూ. 600 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, కొల్లూరి బాబు, కిన్నెర వెంకన్న, కొండమడుగుల వెంకటేశ్వర్లు, నందిగామ సైదులు, జడ వెంకన్న, దంతాల రాంబాబు, గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్, గాలి కృష్ణ, వగ్గు వెంకన్న, పుట్టల దుర్గ, యర్ర సుమన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, జూన్ 5 ప్రభాతవార్త



చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పగిళ్ల అంజయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు అంతటి రాజు, కర్నూరి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, కర్నూరి అంజిరెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, కంచుకొమ్ముల శ్రీను, దొండ యాదయ్య, అంశల శ్రవణ్, చెరుకు నరేష్, కూరాకుల సుధీర్, కొప్పుల నవీన్‌రెడ్డి, మేడి రాజు, ఆరూరి నర్సింహా, ఆరూరి శివ, రూపని అజిత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య మృతికి దైద నివాళి

చిట్యాల రూరల్, జూన్ 5 ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిళ్ల అంజయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అంద జేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయుకలు కందాడి రమేష్‌రెడ్డి, కొం పల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, పరశురాములు, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీ శైలం, ఖాజాపాషా, యాదయ్య, నర్సింహా, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఐదు లక్షల మందికి కంటి పరీక్షలు

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా ముగిసింది. జనవరి 19న కార్యక్రమం ప్రారంభమై జూన్ 2న ముగిసింది. జిల్లాలోని 50 కేంద్రాలలో 50 టీమ్‌లు నిరంతరం శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లాలో 5.01 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. మూడు బఫర్ టీమ్‌లను అందుబాటులో ఉంచి కంటి పరీక్షలు చేపట్టామన్నారు. రీడింగ్ అద్దాలు 85,364 మందికి పంపిణీ చేసినట్లు, ప్రిస్కిప్షన్ అద్దాలు 62,220 మందికి అందించారు. ఈ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టి విజయవంతం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కంటి వెలుగులో భాగమైన వైద్యాధికారులు, జిల్లా అధికారులు, ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఐకెపి, మెప్మా సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. టీమ్ వర్క్ నిర్వహించి కంటి వెలుగును విజయవంతం చేశారన్నారు.

## సదరం క్యాంపు ధరఖాస్తులు చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త

అర్హత గల దివ్యాంగులు ఈ నెల 8, 23 తేదీలలో సమీపంలోని మీ కేంద్రాల్లో ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణయించిన తేదీలలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాలని డిఆర్‌డిఎ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సుందరి కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 13, 22, 28 తేదీలలో ఏరియా ఆసుపత్రిలో సదరం శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాకు 345 స్లాట్ విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సదరం స్లాట్ బుకింగ్‌కు రూ. 35 నిర్ణయించినట్లు తెలిపారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు అంతకు మించి ఎక్కువగా తీసుకుంటే మీ సేవా కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత

మునగాల, జూన్ 5 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ తన పుట్టిన రోజు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన ఇంటి ఆవరణలో మూడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక భాద్యత అని, ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సలు తదితర సమయాల్లో మొక్కలు నాటి మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మ చిన్న వెంకన్న, అల్లి చిన్న రామయ్య, బారి లక్ష్మయ్య, చెరువుపల్లి లింగయ్య, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చెరుకు మధుగౌడ్

చిట్యాల రూరల్, జూన్ 5 ప్రభాతవార్త

అఖిల భారత గౌడ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన చెరుకు మధుసూదన్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘ ం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ సోమవారం నియామక పత్రం అందజేసి మాట్లాడారు. గీత కార్మికులు, గౌడ యువకులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ వారికి సహకారం అందించాలనా న్నరు. సంఘం నిబంధనలకు లోబడి పనిచేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ భాద్యత ఇచ్చిన అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, సంఘం జాతీయ కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రేటర్ హైద్రాబాద్ ఉపాధ్యక్షుడు నందగిరి ఆంజనేయులుగౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమళ్ల కార్తీక్‌గౌడ్, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోపగోని లింగస్వామిగౌడ్, సీనియర్ నాయకులు మిద్దెల



మల్లేశంగౌడ్, బొడిగె అంజయ్యగౌడ్, బొడిగె బక్కశెట్టి బొడిగె ప్రభాకర్, చెరుకు రామలింగం, బొడిగె సాయికుమార్, అంతటి సదానందం, పానుగుళ్ల వెంకటేశం, నమ్ముల అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, జూన్ 5 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు మోత్కూరి రాజు తల్లి శివమ్మ మున్సిపల్ కార్మికురాలిగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు జోగు శ్రీకాంత్, యూత్ నాయకులు బాకి గణేష్, ముళ్లపర్తి రాజేష్, ప్రభాకర్, యాకేష్, నరేష్, శ్రీకాంత్, అఫ్రోజ్, నితిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుల సంతాపం

చిట్యాల, జూన్ 5 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంకు చెందిన నాగిళ్ల శివయ్య మృతి పట్ల సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ సంతాపం వ్యక్తం చేశారు. శివయ్య మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీపీఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చొప్పరి మల్లేశం, వంగూరి శంకరయ్య, పాల మాకుల అర్జున్, నాగిళ్ల కిరణ్, స్వామి, శంకరయ్య, రుద్రవరం మహేష్, చంద్రయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.



## మూడవ రోజుకు చేరిన డీలర్ల సమ్మె

*పాలకవీడు, జూన్ 5 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్లు ఆ సంఘం రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు చేపట్టిన సమ్మె సోమవారం మూడవ రోజుకు చేరింది. సమ్మె కారణంగా రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ నిలిపివేశారు. గౌరవ వేతనం ఇవ్వాలని, కమీషన్ పెంచి నెలవారీగా చెల్లించాలని తదితర సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వస్తే కనీస వేతనం, కమీషన్ పోతే దుకాణం అన్న చందంగా డీలర్లు పోరాడుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని రేషను డీలర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గుండా నర్సింహరావు, రేషన్ డీలర్లు సురేష్, సైదయ్య, రామారావు, నాగేష్, నరసింహ, రాము, నరేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో ఉపాధ్యాయుడిని నిలదీసిన తల్లిదండ్రులు

### విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు

*పాలకవీడు, జూన్ 5 ప్రభాతవార్త*

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని బడిబాటకు వెళ్లిన ఆ ఉపాధ్యాయుడిని గ్రామస్తులు బుద్ధిచెప్పారు. మండలంలోని చెరువుతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు చిన్నారులపై చేసిన అసభ్య ప్రవర్తన కలకలం రేపుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెర్వుతండా ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులిద్దరూ సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇ ంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ ఉపాధ్యాయుడు ఉంటే మేము ఆ పాఠశాలకు వెళ్ల మని వారి తల్లిదండ్రులకు నిక్కచ్చిగా చెప్పారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆరా తీయగా పాఠశాలలో బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తెలియజేయడంతో ఆ ఉపాధ్యాయుడిని నిలదీశారు. కొందరు గ్రామస్తులు ఆగ్రహంతో ఆ ఉపాధ్యాయుడిపై దాడి చేశారు. మరి కొంత మంది స్థానికులు దాడిని ఆపి పోలీసులకు సమాచారం అందించడంతో ఇంచార్జి ఎస్ఐ నవీన్‌కుమార్ ఎంఈవో చత్రునాయక్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఇంచార్జి ఎస్ఐ నవీన్‌కుమార్‌ను వివరణ కోరగా చెరువు తండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను విచారిసు _న్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఎటువంటి ఫిర్యాధు అందలేదని తెలిపారు. ఎంఈవో చత్రునాయక్‌ను వివరణ కోరగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

*నిడమనూరు, జూన్ 5 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి స్వప్న పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు రుద్రాక్షి వినయ్, ఉపాధ్యక్షులు శివసాయిరాం, గౌరవ అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్, పోతనబోయిన వెంకటయ్య, వెంపటి లక్ష్మయ్య, లక్ష్మణ్‌కుమార్, వాసు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల భారీ ర్యాలీ

*నిడమనూరు, జూన్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ వెంకటేశం మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. దోబీ, నాయిబ్రాహ్మణులకు కూడా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ జానయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ అమర్‌కుమార్‌రెడ్డి, అశోక్, శీనయ్య, రహీం, లైన్‌మెన్ సోమశేఖర్, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, వస్రాం, రాము తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: ఎస్ఆర్‌పిటి 07

## మూసీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం సంతోషదాయకం

*సూర్యాపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త*



గత నెల రోజులుగా హైద్రాబాద్‌లో కురిసిన వర్షాల మూలంగా మూసీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలలో పూర్తి స్థాయిలో నిండి రెండవ పంటకు నీరు అందే పరిస్థితి గతంలో ఉండేదని, ఈ సంవత్సరం జూన్ మొదటి వారంలోనే పూర్తి స్థాయిలో నిండడం వల్ల మూసీ ఆయకట్టు ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పూర్తి స్థాయిలో నిండినప్పటికీ లీకేజీల కారణంగా నీరు వృధా అయి రైతాంగానికి సరిపడా సాగు నీరు అందకపోయేదని, లీకేజీలను అరికట్టడం వల్ల ప్రాజెక్టులోకి వచ్చిన నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉండడం వల్ల రైతాంగానికి రెండు పంటలకు సాగు నీరు సమృద్ధిగా అందే అవకాశం ఏర్పడిందన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేకు 8 ఫిర్యాధులు

*సూర్యాపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త*



ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు 8 ఫిర్యాధులు రాగా ప్రతి ఫిర్యాధుదారునితో ఆయన మాట్లాడి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాధుదారులపై సమస్యలపై వేగంగా స్పందించాలని, వారికి భరోసా కల్పించాలని సిబ్బందికి తెలిపారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకోవద్దని, చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడవద్దన్నారు.

## రాయితీపై పంపిణీకి జీలుగు విత్తనాలు సిద్ధం

*కోదాడ టౌన్, జూన్ 5 ప్రభాతవార్త*

కోదాడ పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల రైతులకు రాయితీపై పంపిణీకి జీలులు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాల జీరాక్స్‌లు తీసుకుని కోదాడ పిఎసిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న జీలుగులు 30 కెజిల జీలుగు విత్తనాల బస్తా రూ. 2047.50 కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ. 1568.80 పోను రైతు రూ. 842.70 చెల్లించాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అందించే ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ కార్యాలయాలుగా మారుస్తున్న అధికార పార్టీ చోద్యం చూస్తున్న అధికారులు

*గుర్రంపోడ్, జూన్ 5, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు అయినటువంటి ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్, మోడల్ స్కూల్, మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ ఫ్లెక్సీలు వారి పార్టీ గుర్తులు కలిగినటువంటి ఫ్లెక్సీలను గోడలపై ఏర్పాటు చేసినారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎస్సైకి ఏర్పాటు చేసిన అధికార పార్టీ నాయకులపై చర్య తీసుకొని ఫ్లెక్సీలను తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందిగా అధికారులను విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూనూతల ఎంపిటిసి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్రంపోడ్ మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వడ్డగోని యాదగిరి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మర్ చనముల యాదవరెడ్డి, మండల సీనియర్ నాయకులు లెంకల అశోక్‌రెడ్డి, మామిడి పెద్దలు సీతా భగవంతు, గోగుల లింగయ్య, గాదపాక బిక్షం, మండలి లింగయ్య, తగుళ్ళ యాదయ్య, పోలే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి:

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:*



గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నాడు కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో గంగదేవమ్మ పండుగ (జాతర) సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషంగా, ఆయురారోగ్యాలతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో గ్రామ దేవతల పండుగలతో ఐక్యత పెరుగుతుందన్నారు. నకిరేకల్ ఏయంసి చైర్మన్ కె. ప్రదీప్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగదేవమ్మ తల్లి జాతరలో పాల్గొన్న దూదిమెట్ల బాలరాజు యాదవ్

*కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గంగదేవమ్మ తల్లి జాతరకు విచ్చేసి అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు మట్టిపల్లి నాగరాజు, ఏర్పుల సౌదయ్య, నంద్యాల సైదిరెడ్డి, లింగస్వామి, శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డులకు న్యాయం చేసేది ఎప్పుడు

## 1వ తేదిన పోలీసు ఉద్యోగులకు జీతం ఇచ్చే దమ్ముందా

## బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి

*నకిరేకల్, జూన్ 5, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందనే ఆనందాన్ని 9ఏళ్ళలో ఒక్కసారి కూడా సిఎం కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు చూపించలేక పోయిందని బిఎస్పి నకిరేకల్ నియోజక వర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ఆరోపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ హోంగార్డులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని అది ఎందుకు నెరవేర్చలేకపోయారో రాష్ట్రంలో ఉన్న హోంగార్డులకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. హోంగార్డులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా లాంటి సౌకర్యాలు కల్పించి కడుపులో పెట్టుకొని చూసుకుంటామని కేసిఆర్ మాయ మాటలు చెప్పి మోసం చేశారని ఆరోపించారు. విధి నిర్వహణలో హోంగార్డు ఒకవేళ మరణిస్తే కారుణ్య నియామకాలలో వారి కుటుంబ సభ్యులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 2012వ సంవత్సరంలో ఎస్ఐ బ్యాక్‌కు చెందిన వారికి ఎందుకు ప్రమోషన్లు ఇవ్వడం లేదో ముఖ్యమంత్రి కేసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో పోలీసు ఉద్యోగులకు ప్రతినెల ఒకటవ తేదిన జీతాలు ఇచ్చుకోలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

# నిరంతరాయంగా కరెంటును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

*రామన్నపేట, జూన్5 ప్రభాతవార్త*



దేశంలో ప్రజలకు నిరంతరాయంగా కరెంటును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా సోమవారం విద్యుత్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో నల్లంగొండ జిల్లా పరిషత్తు ఛైర్మన్ బండా నరెందర్‌రెడ్డితో కలిసివారు పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల ఏలుబడిలో కమ్ముకున్న చీకట్లను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు అప్పటికే ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ విద్యుత్ రంగంలో అద్బుత రీతిలో పురోగతి సాధించి దేశానికే దారి చూపే టార్చ్‌లైట్ మాదిరిగా తెలంగాణ నిలిచిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కరెంట్ కోతలు, పవర్‌హాలిడేలు, కరెంట్ కోసం ప్రజలు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు, సబ్‌స్టేషన్‌ల ఎదుట రాస్తారోకోలు కంటికి కనిపించేవని తెలిపారు. 2014లో సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిత్యం వెలుగులు పంచుతున్నారని, నేడు యావత్ భారతదేశంలోనే కరెంట్ కోతలు లేని ఒకే ఒక రాష్ట్రంగా తెలంగాణ పేరుగాంచిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్‌దేనని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోజుకు కేవలం 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే ఉండేదని, ముఖ్యంత్రి కే.సీ.ఆర్ తీసుకున్న సంచలన నిర్ణయంతో ఆ ఉత్పత్తి కాస్తా 18,567 మెగావాట్లకు చేరుకుందని, కే.సీ.ఆర నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతికి ఇది నిదర్శనమని కొనియాడారు. విద్యుత్ శాఖ డి,ఇ సామల రవిప్రసాద్, ఏ.డి.ఇలు సి.హెచ్ నరేష్ కుమార్, మట్ట శ్రీకాంత్, ఏ.ఇ జె.నర్సింహ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమసమన్వ సమితి మండల అద్యక్షులు బొక్క మాదవరెడ్డి, బీఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, ఎడ్ల మహేంధర్‌రెడ్డి, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, రేఖ యాదయ్య, అప్పం లక్ష్మీనర్సు, పోతరాజు సాయికుమార , ఎం.డి ఆమేర్, మీర్జా అస్లాంబేగ్ పాల్గొన్నారు.

# బడి బాటలో భాగస్వాములవ్వండి : జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి


*తిప్పర్తి, జూన్ 5, ప్రభాతవార్త:*

బడిబాటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ అరుంధతితో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ సర్కారు బడులను బలోపేతం చేసేందుకు చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి రండి కదలి రండి చేయి చేయి కలుపుదాం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పలు సమస్యలు ఉపాధ్యాయులు జిల్లా పరిషత్‌లో లీడర్ పాశంరామ్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు మౌలిక సదుపాయాలు మైనర్ రిపేర్లు ఉన్నాయని దృష్టికి తీసుకురావడంతో పదిరోజుల్లో సంబంధిత అధికారులతో చర్చించి తన సొంత ఖర్చులతోనైనా చేపిస్తానని అన్నారు. మండలంలోని ఆరు జిల్లాపరిషత్ పాఠశాలలో నాలుగు సంవత్సరాలుగా స్కాంవెంజర్లకు ఇస్తున్న మాదిరిగా ఈసారి కూడా ఆరునెలలకు ముందే తన సొంత డబ్బులు 90వేల రూపాయలు అందజేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేష్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ, యోగంధర్‌నాథ్, శోకత్ అలీఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, వీరాచారి, జయమ్మ, నరహరి, ఎంఆర్‌సి కొండయ్య, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.



# నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, జూన్ 5, ప్రభాతవార్త:*



నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ నిర్మాణానికి రూ. 10లక్షలు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మంత్రి తలసాని ,ఓఎస్‌డి కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి పూర్తి సహకారం : పిల్లి రామరాజు యాదవ్

*తిప్పర్తి, జూన్ 5, ప్రభాతవార్త:*



ఆలయాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అర్కెఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. తిప్పర్తి మండలంలోని సోమవారం మర్రిగూడెంలో మల్లన్న స్వామి పండుగలో ఆయన పాల్గొని గ్రామస్తులతో కలిసి మల్లన్న ఆలయానికి భారీ ర్యాలీతో ఊరేగింపుగా బయలుదేరారు. ఆయన యాదవులు కుల దైవం మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంతో పాటు తిప్పర్తి మండలంలో గత రెండు సంవత్సరాలుగా గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అదేవిధంగా మర్రిగూడెంలో మల్లన్న స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతు సహకారం నిరంతరం చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాలలో యువతను ప్రోత్సహించేందుకు ఆర్కెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో క్రీడా పోటీలు పెట్టినట్లు తెలిపారు. నల్లగొండ నియోజకవర్గ ఏ కుటుంబానికి ఆపద వచ్చిన తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవులు జానయ్య, చింతమల్ల సైదులు, మల్లయ్య, లింగయ్య, వెంకన్న, శంకర్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు చల్లగుండ సోమయ్య మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విశాలమైన తరగతి గదులు, చక్కటి ఫ్యూరిఫైడ్ వాటర్, మధ్యాహ్న భోజనం, ప్రతి విద్యార్థికి రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లమ్మ, అనితకుమారి, ఎస్ఎంసి వైస్ చైర్మెన్ ఏపూరి ధనమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఏపూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకురాలు కళ్ళు సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సభ

*నకిరేకల్, జూన్ 5, ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించిన కళ్ళు సుగుణమ్మ అని సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సోమవారం రోజున కళ్ళు సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సభ రాచకొండ వెంకన్న, మండలకార్యదర్శి అధ్యక్షతన కార్యక్రమం నకిరేకల్ సెంటర్‌లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కందాల ప్రమీల మాట్లాడుతూ కళ్ళు సుగుణమ్మ ఈ ప్రాంతంలో మహిళల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహించి మహిళల సమస్యలపైన నిరంతరం పోరాటాలు నిర్వహించడం జరిగింది. సారా ఉద్యమంలో ముందుండి పోరాటాలు నిర్వహించడం జరిగింది. మహిళా సంఘంలో రాష్ట్ర జిల్లా నాయకత్వం వహించారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లు సుగుణమ్మ మహిళా అనుచరులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా నకిరేకల్ సెంటర్లలో అన్నదానం కార్యక్రమం మరియు తాటికల్లులోఉన్నటువంటి వృద్ధాశ్రమంలో వారికి పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మన మండల నాయకులు జిల్లా నాయకులు వారి కుటుంబ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, రూపటౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, యానాల కృష్ణారెడ్డి ఎక్స్ ఎంపిపి మర్రి వెంకటయ్య, సుంకుమనమ్మ కేతేపల్లి మండల కార్యదర్శి లూర్ధు మారయ్య, చిన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ కొప్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వెలుగులతో నింపిన ఘనుడు సిఎం కెసిఆర్ : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నాగారం 05 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపిన ఘనుడు సిఎం కెసిఆర్ అని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం మండల కేంద్రంలోని 132/32 కె.వి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని మట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించి 50 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. సిఎం కెసిఆర్ తన మేధస్సుతో విద్యుత్‌ను నాలుగు విధాలుగా తయారు చేయవచ్చని తెలుసుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా రాష్ట్రాన్ని విద్యుత్ వెలుగులతో నింపాడని కొనియాడారు. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రం చీకటిగా మారుతుందని చెప్పిన ఆంధ్ర పాలకులకు ధీటైన సమాధానం చెప్పాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పిడి కిరణ్‌కుమార్, విద్యుత్ డిఈలు శ్రీనివాస్, రాజశేఖర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రజాక్,



తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఎంపిపి కూరం మణి వెంకన్న, విద్యుత్ ఏడిలు అరుణ్‌కాంత్, శ్రీనివాస్, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, విద్యుత్ ఏఈ మహేంద్రనాథ్, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, సబ్ ఇంజనీర్లు, ఫోర్‌మెన్లు, లైనింగ్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### -బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర, జూన్ 5 (ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని నాయినవానికుంట గ్రామంలో మండల నాయకుడు, గ్రామవాసి వినయ్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ విక్రమ్‌రెడ్డి పిలుపు మేరకు ఆ గ్రామా నికి వెళ్లి యాదవుల ఆరాధ్యదైవం శ్రీ గంగమ్మతల్లి జాతర సంద ర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే మండలంలోని పోతునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.50వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. అలాగే గ్రామంలో అనా రోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన మేకల లక్ష్మయ్య, కత్తి



గోవిందరెడ్డికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనురాధసుందర్‌రెడ్డి, వైస్ ఎంపి యడవల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, చింత పల్లి సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్దన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు పగడాల సైదులు, బుర్రి రాంరెడ్డి, వజ్జ ప్రసాద్, నడ్డి సత్యం, నాగారు జునరెడ్డి, శ్రీనాథ్, తిక్కనబోయిన వెంకన్న, కరీం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

శాలిగౌరారం 05 (ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి ఎం.నాగయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గురజాల, తుడిమెడి, చిత్తలూరు పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హైస్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ తదితర విష యాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. నాణ్యమైన విద్యను అందించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని విద్యార్థుల నమ్మకాన్ని కలిగించే విధంగా ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. జూన్ 20న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్య దినోత్సవం



నిర్వహించుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించాలన్నారు. ఉదయం గ్రామాలలో ప్రజాప్రతినిధులతో కలిసి ర్యాలీ నిర్వహించి పాఠశాలలో పతాకావిష్కరణ చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గురజాల ప్రధానోపాధ్యాయులు సైదులు, తుడుమిడి ప్రధానో పాధ్యాయులు శ్రీధర్, చిత్తలూరు ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ప్రభాకర్‌రెడ్డి, శోభరాణి, లలిత, అనిత మరియు సిఆర్‌పిలు, అంగనివాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి 05 (ప్రభాతవార్త



మండలంలోని తొండ గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూనూరు నాగమల్లు, ఉపాధ్యక్షులుగా కొండ సోమనర్సయ్య, కార్యదర్శిగా లోడే వెంకన్న, డైరెక్టర్లుగా నిమ్మల యాదయ్య, చిత్తలూరి పెద్ద యాదగిరి, ఖమ్మంపాటి రవి, రెడ్డిమల్ల యాకన్న, చిత్తలూరి నర్సమ్మ, ఏరుకల సత్తెమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన గీత కార్మిక సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితో ఎంతో మనశ్శాంతి : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

శాలిగౌరారం 05 (ప్రభాతవార్త



దైవభక్తితో ఎంతో మనశ్శాంతి కలుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలంలోని తుడిమిడి గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవమైన గంగదేవమ్మ పండుగ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గ్రామ సర్పంచ్ చలకాని రజిత-కొమురయ్య, చెవుగాని అశోక్, వేముల లింగయ్య, కుంభం రమేష్, బండారు మల్లయ్య, గడ్డం వీరయ్య, ఈర్ల కిరణ్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇళ్లల్లో చోరీ

చిట్యాలరూరల్,జూన్ 5 (ప్రభాతవార్త

ఇంటికి వేసిన తాళాలను ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పొట్లపల్లి శ్రీధర్ తన కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం గుండ్రాంపల్లిలో జరుగుతున్న బొడ్రాయి పండుగకి తన బంధువుల ఇంటికి వెళ్లి ఆరాత్రి అక్కడే ఉన్నారు. పక్క ఇల్లు అయిన శ్రీధర్ తల్లి సుగుణమ్మ రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి తన బంధువుల ఇంటికి పండుగకి వెళ్లింది. శ్రీధర్ సోమవారం తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు తెరచి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శ్రీధర్ ఇంటితో పాటుగా పక్కనే ఉన్న అతని తల్లి సుగుణమ్మ ఇంట్లోనూ చోరీకి పాల్పడ్డారు. శ్రీధర్ ఇంట్లోని బీరువా పగులగొట్టి అందులో ఉన్న 8తులాల బంగారం, 18తులాల వెండి, రూ.25 వేలు నగదుతో పాటుగా టీవీ, గ్యాస్ పొయ్యి, సిలిండర్ చోరీ చేశారు. అలాగే సుగుణమ్మ ఇంట్లో 45 తులాల వెండితో పాటుగా రూ.10వేలు నగదు, గ్యాస్ సిలిండర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రెండు ఇళ్లల్లో కలిపి సుమారు రూ. 2.5లక్షల విలువైన వస్తువులను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదాబాబు తెలిపారు.

## మండలంలో జోరుగా బడిబాట

### ఇంటింటా ప్రచారం

కట్టంగూర్, జూన్ 5 (ప్రభాతవార్త



బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరుతూ మండల వ్యాప్తంగా బొల్లేపల్లి, పామనుగుండ్ల, ఈదులూరు, కట్టంగూర్‌లతోపాటు వివిధ గ్రామాల్లో ఆయా ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఇంటింటికి ఉపాధ్యాయులు తిరుతుగూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న వసతులను, కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య : ఎంఈఓ మేక నాగయ్య**

ఈసందర్భంగా మండల విద్యాధికారి మేక నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం, ఉపకారవేతనాలు,రవాణా సౌకర్యం,ఉచిత దుస్తులు,సాంకేతిక విజ్ఞానాన్ని అందించేందుకు ఎల్ఈడి ద్వారా విద్యాబోధన అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

## కారు ఢీకొని చిన్నారికి తీవ్ర గాయాలు

చిట్యాలరూరల్, జూన్ 5 (ప్రభాతవార్త

ఇంటి ఎదురుగా నిలుచున్న ఓ చిన్నారిని కారు ఢీకొట్టడంతో కాలికి తీవ్రగాయాలైన ఘటన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కుక్కల సత్యనారాయణ మూడేళ్ళ కుమార్తె చైత్ర తన ఇంటి ఎదురుగా నిలుచున్న సమయంలో అజాగ్రత్తగా వస్తున్న టీఎస్ 30 హెచ్ 3458 నెంబరు గల కారు చిన్నారిని ఢీకొట్టడంతో కాలికి తీవ్రగాయాలయ్యాయి.దీంతో చికిత్స నిమిత్తం చిన్నారిని హైదరాబాద్ లోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చైత్ర తల్లి అనూష ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## చోరీ కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష

తుంగతుర్తి 05 (ప్రభాతవార్త

చోరీ కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి రాచర్ల శాలిని సోమవారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే మట్టంపల్లి మండల కేంద్రానికి చెందిన మామిడి శ్రీకాంత్ 2022 నవంబర్‌లో తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన మూల వెంకట్‌రెడ్డి, గుండా నవీన్ ఇండ్లలో గ్యాస్ సిలిండర్లు చోరీలకు పాల్పడ్డాడు. దీంతో అప్పటి ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు చోరీ రుజువు కావడంతో సంవత్సరం కాలం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

# ఇరిగేషన్ శాఖ అధికారుల ఆదేశాలతో వెనక్కి తగ్గిన రియల్టర్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండల ఇరిగేషన్ శాఖ డీఈ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం వార్త పేపర్‌లో గత నెల మే 31వ తేదీనవచ్చిన కథనం ప్రకారం సైదాపురం చెరువులో డెవలప్మెంట్ చేస్తున్నటువంటి వెంచర్ స్థలం ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో ఉందని ఇరిగేషన్ వారి సర్వేలో తేలడంతో వెంటనే సంబంధిత రియాల్టర్‌కు రెండు రోజులలో వారు పోసిన మట్టిని తీసి వేయాలని, లేని పక్షంలో వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయని చెప్పడంతో సైదాపూర్ చెరువులో డెవలప్మెంట్ చేసిన సంబంధిత రియాల్టర్ ఎఫ్‌టిఎల్ పరిధిలోని బఫర్ జోన్ పరిధిలో పోసినటువంటి మట్టిని తీసివేయడానికి ఒప్పుకొని సోమవారం జెసిపి ట్రాక్టర్లు పెట్టి వారు పోసిన మట్టిని తీసి వేస్తున్నట్లు తెలిపారు.








# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత



**సూర్యాపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :** మానవ మనుగడ ఉన్నంత కాలం పర్యావరణ పరిరక్షణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సద్దుల చెరువు ట్యాంక్ బండ్ వద్ద గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, పర్యావరణ పరిరక్షణకు ప్రజలను చైతన్యవంతులను చేయడానికి గ్రీన్ క్లబ్ ట్రస్టు రూపొందించిన పర్యావరణ సూక్తులతో కూడిన ఇకో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలు ఎన్నో చట్టాలను, ఆంక్షలను తీసుకువస్తున్నాయన్నారు. నిషేధాల కంటే నిరంతరం చైతన్యపర్చడం ద్వారానే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్టు సేవలను ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని, ప్రజల భాగస్వామ్యం, సమిష్టి భాద్యతతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్టు సేవలను ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని, సమిష్టి భాద్యతతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు కూడా పర్యావరణ సమతుల్యత పట్ల అవగాహనతో మసులుకోవాలన్నారు. సామాజిక భాద్యతగా ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకోవాలన్నారు. సూర్యాపేట ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్టు సభ్యులకు, వారికి సహకరించిన సుధాకర్ పివిసి యాజమాన్యానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రీన్ క్లబ్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార సంఘం ద్వారా 95 వేల వరి ధాన్యం బస్తాల కొనుగోలు

**తుంగతుర్తి 05 ప్రభాతవార్త:** రైతు సేవా సహకార సంఘం తుంగతుర్తి ద్వారా ఖరీఫ్ సీజన్‌లో 95 వేల బస్తాల వరి ధాన్యం కొనుగోలు జరిగిందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఏప్రిల్, మే నెలలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార లావాదేవిలను ఈ సందర్భంగా పాలకవర్గం ఆమోదించారు. ఈ యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తుంగతుర్తి, వెలుగుపల్లి, అన్నారం మూడు ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా మొత్తం 95 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని సేకరించినందుకు సొసైటీ సిబ్బందిని అభినందించారు. ప్రస్తుతం సొసైటీలో యూరియా 10-26-26, 20-20-013 ఎరువుల బస్తాలు జీలుగ విత్తనాలు 30 కేజీల బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మోడం శ్రీలత, కార్యదర్శి వెంకటేశ్వర్లు, డిసిసిబి మేనేజర్ యాదగిరి, అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, సొసైటీ డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మాజీదు, భిక్షంరెడ్డి, రామనర్సయ్య, ఈదయ్య, పూలమ్మ, యాకయ్య, రవిందర్‌రెడ్డి, చాంప్లానాయక్, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

**నాగారం 05 ప్రభాతవార్త** నాగారం మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మిట్టపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ రూ.10,000 నగదును రాములు కుమారుడు ఉపేందర్‌కు పంపించగా సోమవారం నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి తరాల ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద కాలంలో ప్రతి పేద కుటుంబానికి బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్ని వేళలా అండగా ఉంటారని అన్నారు. ఆయన వెంట మహంకాళి నాగరాజు, బుర్ర వీరయ్య, లింగమల్లు, సాయి, వీరేష్, బాలు తదితరులు



# బిఆర్ఎస్ పార్టీ పేరుతో అధికారిక భూదందా

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి : పాశం నరేష్‌రెడ్డి**



**తిప్పర్తి, జూన్ 5, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ పేరుతో అధికార భూదందా ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్నాడని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. రాబోయే రెండు మూడు ఏళ్ళలో భారతదేశంలో అత్యధిక స్థిరాస్తులు కలిగిన పార్టీగా బిఆర్ఎస్, రాజకీయ నేతగా కేసిఆర్ అవతరించబోతున్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యక్తిగత ఎజెండాతో ఒక ప్రణాళిక ప్రకారం టిఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీ బిఆర్ఎస్ పార్టీ మార్పు చేసినాడు. బిజెపి పార్టీకి, కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు చేస్తానని చాలా ప్రగల్భాలు పలికినాడు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కనీసం నామినేషన్లు కూడా వేయలేదు. కానీ బిఆర్ఎస్ పార్టీ స్థాపించడం వెనుక అసలు నిజం బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కోకాపేటలో 11 ఎకరాల చేస్తున్నాడు. ఇలా క్రమ క్రమంగా చూస్తుండగానే దేశంలోని ప్రధాన నగరాలు ముంబై, చెన్నై, బెంగుళూరు, కొలకత్తా ఇలా దేశవ్యాప్తంగా అధికారికంగా భూములు పొందబోతున్నాడు. రద్దయిన పార్టీ టిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యాలయాల స్థలాలలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఇతర రాష్ట్రాలలో పోటీ చేయని బిఆర్ఎస్ పార్టీకి కార్యాలయాల పేరిట భూములు కాజేసే కుట్రను ప్రజలు గమనించాలి.

# సూర్యాపేట మున్సిపాలిటీకి అవార్డు




**ప్రభాతవార్త, సూర్యాపేట**

లక్షకు పైగా జనాభా గల మున్సిపాలిటీల్లో సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ అవార్డును ప్రకటించింది. పట్టణంలోని ఇళ్ల నుండి సేకరించిన తడి చెత్తను కంపోస్టు యార్డులో 100 శాతం ఎరువుగా మార్చి అమ్మడం, ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్లాస్టిక్ టైల్స్, ట్రిక్స్ తయారు చేయడం, ప్రతి వార్డులో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తుండడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సూర్యాపేట మున్సిపాలిటీకి పర్యావరణ అవార్డును ప్రకటించింది. ఘన వ్యర్థ, ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్దతిలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అవార్డుకు ఎంపిక కాగా సోమవారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆయనను అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

**సూర్యాపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంకు బండు వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేట్ పొల్యూషన్ బోర్డు ఆధ్వర్యంలో సువెన్ ఫార్మాస్యూటికల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈఈ శంకర్‌బాబు, సువెన్ ప్రొడక్షన్ మేనేజర్ వెంకటరమణ, అడ్మినిస్ట్రేషన్ ఏజీఎం సిహెచ్ వెంకటరెడ్డి, రమణ, పిఆర్‌వో సైదులు, సురేష్‌రెడ్డి, పూర్ణచందర్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేష్, జీవరత్నం, రావుస్ ఫార్మా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** జిల్లాలో ఈనెల 11వ తేదిన నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు సబంధించి సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కేటాయించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 16095 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నరని ఇందులో 191 మంది ఉర్దూ మీడియం అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. ఈనెల 11న గ్రూప్ ప్రిలిమనరీ పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిచనున్నట్లు అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 10.15 గంటల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని 10.15 గంటలకు గేట్‌లు మూసివేయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలు, పరీక్షకు సంబంధించి ఎటువంటి సమస్య, సందేహాలు ఉన్నా టోల్ ఫ్రి నెంబర్ 18004251442కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు.

## 2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవెలబుల్ పథకము యందు జిల్లాకు మొత్తము (100) సీట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: 2023 24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవెలబుల్ పథకము యందు జిల్లాకు మొత్తము (100) సీట్లు మంజూరు కాగా అందులోని (90) సీట్లు యస్.టి ఉపకులాలకు మరియు (10)సీట్లు పిటిజి కులముల వారికి మంజూరు చేయడము జరిగింది. మొత్తము సీట్లు నుండి 33శాతం బాలికలకు కేటాయిస్తు 3వ తరగతి (50) సీట్లు 5వ తరగతికి (26)సీట్లు, మరియు 8వ తరగతికి (24)సీట్లు తరగతి వారిగా కేటాయించనైనది. కావున జిల్లా యందు గల గిరిజన తెగల యందుగల ఉపకులములకు చెందిన వారు మరియు పిటిజి ఉపకులమునకు చెందిన విద్యార్థిని / విద్యార్థులకు తెలియపరచునది ఏమనగా పైన తెలిపిన సీట్లకు లాటరీ పద్ధతి ద్వారా స్థానిక ప్రభుత్వ గిరిజన బాలువ వసతి గృహము, పానగల్ రోడ్డు నల్లగొండ పట్టణము యందు తేది: 07.06.2023 ఉదయం 10 గంటలకు లక్కీడ్రా కార్యక్రమము నిర్వహించబడును. ఇతర సమాచారము కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం సంక్షేమ భవన్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నల్లగొండ యందు సంప్రదించవలెను. 08682 295715/ 9515181080

## అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**వేములపల్లి, జూన్ 5 ప్రభాతవార్త**

వేములపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బుగ్గబావిగూడెం అంగన్వాడీ టీచర్ రోజా మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు ప్రారంభ వయసు అత్యంత ప్రధానమైనదన్నారు. చిన్నారుల బాల్యవిద్య ప్రాధాన్యతను సమాజం గుర్తించే విధంగా అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు నైపుణ్య అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రం తోడ్పడుతుందన్నారు. రెండున్నర సంవత్సరాల పిల్లల నుంచి ఆరు సంవత ్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని అర్హులైన ప్రతి చిన్నారిని తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనిత కాంతమ్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఎల్ఆర్

**మాడ్గులపల్లి, జూన్ 5 ప్రభాతవార్త**

మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన తోట లక్ష్మీనర్సింహారెడ్డి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం పాములపాడు గ్రామానికి చేరుకొని లక్ష్మీనర్సింహారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామిర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు

# అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామపంచాయితీలు



**చండూరు, 5జూన్, ప్రభాతవార్త:** పేరుకే కొత్త పంచాయితీలు కానీ పాత సమస్యలు నేటికీ తీరడంలేదని ప్రజలు నిరాశ చెందుతున్నారు. వేగంగా అభివృద్ధి జరగాలంటే తండాలు, గుడాలను పంచాయితీలుగా ఏర్పాటు చేయడమే మార్గమని ప్రభుత్వం భావించింది. దానికి అనుగుణంగా 2018 పంచాయితిరాజ్ చట్టం ప్రకారం మండలలోని పడమటి తాళ్లా, చొప్పరివారిగూడెం, తాస్కానిగూడెం, గొల్లగూడెం, తిమ్మారెడ్డి గూడెం, జోగిగూడెం, కమ్మగూడెం, శేరి గూడెంలు ప్రస్తుతం నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల మండలంలో కొనసాగుతున్నాయి. కొత్తగా ఏర్పడటంతో ఆయా గ్రామాల ప్రజలు కూడా ఎంతో అభివృద్ధి జరుగుతుందని భావించినప్పటకీ నేటికీ గ్రామాలలో సరైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి జరిగిందని ప్రభుత్వం చెబుతున్నప్పటకీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో మాత్రం అంత అభివృద్ధి జరగలేదని నిరాశ చెందుతున్నారు. ఓట్లకోసం నాయకులు చెప్పే మాటలునమ్మి మలల్లీ మళ్లీ మోసపోతూనే ఉన్నారు. నూతన గ్రామ పంచాయితీలు ఏర్పడి 4సంవత్సరాలు దాటినా కొత్త పంచాయితిలైన పడమటి తాళ్లా, తిమ్మారెడ్డి గూడెం ప్రజలు రేషన్ బియ్యం వచ్చాయంటే పక్క గ్రామాలకు పరుగెత్తాల్సి వస్తంది. ప్రభుత్వ రేషన్ షాపులను ఇంకా ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల రేషన్ కోసం నాలుగైదు కిలో మీటర్ల దూరంలో ఉన్న పక్క గ్రామాలకు వెళ్లి తీసుకోవాల్సి వస్తుంది. దీంతో మహిళలు , వృద్ధులు తీవ్ర ఇబ్బంది వ డ ు త ు న్నా ర ు. ఇప్పటికైనా గ్రామాలలో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కో ర ు త ు న్నా ర ు. అదేవిదంగా కొన్ని గ్రామాలలో ఫించన్ కూడా ఇవ్వకపోవడంతో పక్క గ్రామాలకు వెళ్లి తీసుకోవడానికి వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సొంత గ్రామంలోనే ఫించను పంపిణి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కొత్త గ్రామ పంచాయితీలు ఏర్పడ్డ గ్రామాలలో కొత్త గ్రామ పంచాయితీలు, అంగన్వాడి కేంద్రాలు నిర్మించలేదు. పాత పాఠశాల భవనాల్లోనే ఇవి కొనసాగుతుండగా, వాటిలో చాలావరకు శిధిలావస్థకు చేరుకున్నాయి. తిమ్మారెడ్డి గూడెంలో శిధిలావస్థకు చేరిన భవనంలోనే పంచాయితి, అంగన్వాడీ కేంద్రం నడుస్తున్నాయి. వాటికి శాశ్వత భవనాలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిదంగా కొతనత గ్రామ పంచాయితీలలో ప్రధాన రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడంతో గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే కంకర తేలిన మట్టి రోడేనడ దిక్కు. వీటిని తారు రోడ్డుగా మార్చాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులకు ఎన్నిమార్లు విన్నవించినా వారి కల నెరవేరడంలేదు. రోడ్ల కోసం పడమటితాళ్ల గూడెం ప్రజలు ఉప ఎన్నికలముందు రోడ్లు వేస్తేనే ఓట్లు వేస్తామని నిరసనలు కూడా చేశారు. చొప్పవారిగూడెం, జోగిగూడెం, తిమ్మారెడ్డిగూడెం గ్రామాలకు తారు రోడ్డు నిర్మించాలనే డిమాండ్ ఎప్పటినుండో ఉన్నా గ్రామపంచాయితీలు ఏర్పడి 4సంవత్సరాలు దాటినా ఇంకా రోడ్లు వేయలేదు, వర్షాకాలం వచ్చిందంటే నరకయాతనగా మారుతుంది. అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు మునుగోడు ఉప ఎన్నికలు ఒక అవకాశంగా కలిసొచ్చింది. ఈ సమయంలోనైనా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అంతాభావిం చారు. ఆయా గ్రామాలకు ఇతర జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రులు ఇంచార్జులుగా పనిచేసి గెలుపే లక్ష్యంగా ప్రజలు అడిగింది కాదనకుండా గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలు, తదితర హామిలు ఇచ్చారు. కానీ అధికారపార్టీ అభ్యర్థి గెలిచి 7నెలలు కావస్తున్నా హామీలు అమలు కావడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండటంతో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయడం సవాలుగా మారనుంది. రాష్ట్రంలో సాధారణ ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో కొత్త గ్రామ పంచాయితీల అభివృద్ధిపై అనుమానాలు కమ్ముకుంటున్నాయి. ఎన్నికల నాటికి గ్రామాలలో తారురోడ్లు, మురికికాలువల నిర్మాణం ,సిసిరోడ్లువంటివి పూర్తి కావడం సాధ్యమయ్యేనా అంటూ గ్రామస్తులు సందేహం వ్యకనతం చేస్తున్నారు. ఏదిఏమైనా గ్రామాలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉప ఎన్నికలలో ఇన్చార్లుగా పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇచ్చిన హామీలు తప్పని సరిగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికీ ఎన్నికల ప్రధాన హామీలు నెరవేరకపోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. హామీలు అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ తరుపున ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థికి ఓటమి తప్పదని ప్రతిపక్షాలతో పాటు అధికార పార్టీ నాయకులు కూడా చర్చించుకుంటున్నారు.

**తారు రోడ్డు నిర్మించాలి: ఏనుగు వెంకట్‌రెడ్డి, చొప్పరివారి గూడెం.**

నాటికి నేటికి మారింది పేరు మాత్రమే మా గ్రామానికి పోయే ప్రధాన రహదారి పూర్తిగా కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారింది. అత్యవసర సమయంలో మండల కేంద్రం వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2016నుండి ఎన్నోమార్లు అధికారులు , ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదు. కొత్త పంచాయితీ ఏర్పాటుతోనైనా రోడ్డు వేస్తారని అనుకుంటే ఇప్పటివరకు వేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి. అదేవిదంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట




**మాడ్గులపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** మాడ్గులపల్లి మండలంలోని కోయలపాడు ఇస్కబావిగూడెం గ్రామాలలో సోమవారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అంగన్వాడీ టీచర్లు ఆయాలు చిన్నారులతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, అనితలు మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు ప్రారంభ వయసు అత్యంత ప్రధానమైనదని చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారంతో పాటు బాల్యవిద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు నైపుణ్య అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రం తోడ్పడుతుందన్నారు. రెండున్నర ఏళ్ల పిల్లల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి చిన్నారికి అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు భారతి వల్లపుదాసు ఎస్తేరా మడ్డి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

**చండూరు, 5జూన్, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపల్ కేంద్రంనుండి మునుగోడు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై మున్సిపల్ సమీపంలో ఉన్న లోలెవెల్ వంతెన వల్ల వర్షాకాలం వచ్చిందంటే వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారుతుంది. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రెండు, మూడు రోజులు వాహనాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. అత్యవసరం ఉంటి వెళ్లాలంటే చండూరునుండి అంగడిపేట ఇడికుడ గ్రామాలనుండి వెళ్లాలి, కానీ అంగడిపేటలో కూడా లోలెవల్ వంతెన ఉండటంతో అక్కడకూడా వరద ప్రవాహం ఉధృతంగా ఉండటం వల్ల ప్రజలు గత సంవత్సరం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, వర్షాకాలం సమీపిస్తుండటంతో వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, తాస్కాని గూడెం నుండి చండూరు వరకు డబుల్ రోడ్‌తో పాటు వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కూడా పలు సందర్భాలలో అన్నారని, ఈ వంతెన నిర్మాణానికి అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# నకిలీ బిటి పత్తి విత్తనాల పట్టివేత

*ఆలేరు, జూన్ 5, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణానికి చెందిన ఒక రైతు నకిలీ బీటీ పత్తి విత్తనాలను కలిగి ఉన్నాడని విశ్వసనీయమైన సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారిని పద్మజ, ఆలేరు ఎస్ఐ సంయుక్తంగా చేపట్టిన సోదాలో ఆలేరు పట్టణం, రెడ్డిగూడెం సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కనగల మాల్‌రెడ్డి పృధ్వీ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో తనిఖీ చేయగా 6 కిలోల హెచ్‌టీ బీటీ 3 పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆలేరు ఎస్ఐ జి వెంకటశ్రీను విలేకరులకు తెలిపారు. పత్తి విత్తనాల విషయమై నిందితున్ని ప్రశ్నించగా గుంటూరుకు చెందిన మారాజు సురేష్ వద్ద నకిలీ విత్తనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. పత్తి విత్తనాలను పత్తి పంట వేయడానికి, ఎవరైనా అడిగితే అమ్మకానికి నిలువ ఉంచుకున్నట్లు తెలిపాడని, మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను కొని నష్టపోరాదని, ఈ పత్తి విత్తనాలతో పర్యావరణానికి ముప్పు అని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాల దుకాణాలను విత్తనాలను



కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో కొనుగోలు సంబంధించిన రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు అనధికారంగా ఎవరైనా అమ్మినచో మొబైల్ నెంబర్‌కు 8712662477 ఫోన్ చేయాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

## ఎన్సీసీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

*ఆలేరు, జూన్ 5, ప్రభాతవార్త:*

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన ర్యాలీ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. 10వ ఎన్సీసీ బెటాలియన్, వరంగల్ వారి ఆదేశాల మేరకు మేరీ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ జరిపామని అనంతరం మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ ఎన్సీసీ కాడెట్లచే చేయించామని, అలాగే వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాడెట్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని, పర్యావరణానికి




అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి, అవసరమైన అవగాహన పెంచడానికి ఈరోజు చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామసుందరి లక్ష్మమ్మ, నవీన్‌కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలి


*ఆలేరు, జూన్ 5, ప్రభాతవార్త:*



గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో జరుగుతున్న మహేంద్ర అన్న యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పురస్కరించుకొని వెటరన్ లెవెన్, ఆలేరు జూనియర్ జట్లు తలపడగా వెటరన్ లెవెన్ విజయం సాధించడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన శ్రీనాథ్‌కు పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు జూకంటి వెంకటేష్, పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, 6వ వార్డు అధ్యక్షులు పల్లె మహేష్, దూడ మధుసుదన్, ఎస్‌కే మహమూద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

*కట్టంగూర్, జూన్ 5 ప్రభాతవార్త*




మునుకుంట్ల మెయిన్‌రోడ్డు నుంచి మహారాజుల కాలనీవరకు ఎస్‌డిఎఫ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను సోమవారం కట్టంగూర్ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల యువజన నాయకులు వల్లపు రమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నెబోయిన మంగమ్మనర్సింహ, ఊట్కూరి బిక్షం, పోశబోయిన లింగస్వామి, నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడుకలు కంఠమహేశ్వరస్వామి ఆశీస్సులు లభించాలి

**కేఎస్ఎన్ ప్రసాద్**

*మోతె, జూన్ 5, ప్రభాతవార్త:*



గౌడ కులస్తులకు కంఠమహేశ్వరస్వామి, పరమశివుడి ఆశీస్సులు ఎల్లవేలలా లభించాలని కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కరక్కాయల గూడెం గ్రామంలో నూతనంగా గుడి నిర్మాణం చేసుకొని కంఠమహేశ్వరస్వామి సురమాంబ తల్లి పరమశివుడు నందీశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కంఠమహేశ్వరస్వామి శివుడి కంఠంలో నుంచి ఉద్భవించిన దేవుడని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు గ్రామ దేవతలు కులదైవాలకు పుట్టినిల్లు అని అన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ స్వాములకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలకృష్ణగౌడ్, దుశర్ల రామచంద్రయ్యగౌడ్, రాములుగౌడ్, వీరస్వామిగౌడ్, శ్రీనుగౌడ్, నరసింహ గౌడ్ , రమేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, నర్సయ్యగౌడ్, వెంకన్న గౌడ్, దుర్గయ్యగౌడ్, బుచ్చిబాబు గౌడ్, ఉపేందర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*డిండి, జూన్ 5 ప్రభాతవార్త*

డిండి మండలకేంద్రానికి చెందిన ముదిరాజ్ కుటుంబానికి చెందిన గుడి మల్లమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబానికి డిండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొలం శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, తవిటి సుధాకర్,కటికర్ల శ్రీను, మల్లేష్, సాయిబాబా, తిరుపతయ్య, గుడి రాములు, బల్మూరి సైదులు, అంజి, పొలం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

*శాలిగౌరారం 05 ప్రభాతవార్త*

తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నందు నూతన మార్కెట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే రానున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పురుగుమందుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, జూన్ 5 ప్రభాతవార్త*




పురుగుమదుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని కార్టేవా అగ్రిసైన్స్ కంపెనీ టిడిజిఎం ఎ.రామలింగేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్టేవార్డిషిప్ డే పురస్కరించుకొని మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు పురుగు మందులు ఉపయోగించే సందర్భంగా మూతికి మాస్క్, గ్లౌస్లు ధరించి పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఈ కరుణకుమార్, ఎస్ఈ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జూన్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో నీటి పారుదలశాల అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మండలంలోని చెరువులు, మత్స్యకార్మికుల సంఘం, చెరువు కింద రైతులు, చెరువులతో లబ్దిపొందే వారు సమావేశంలో పాల్గొనేలా చూడాలని కోరారు. చెరువుల పండుగ విజయవంతం చేసేందుకు తమ సిబ్బంది తాను పనిచేస్తామని నీటి పారుదలశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ అన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలి

*పెన్‌పహాడ్, జూన్ 5, ప్రభాతవార్త:*



బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ వరకాల అంజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన సౌకర్యం, ఉచిత దుస్తులు, నోట్ పుస్తకాలు ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఒగ్గు సోమన్న, నారాయణ, రామచంద్ర రెడ్డి, గజ్జెల ధర్మారెడ్డి, దాసరి మట్టయ్య, ఒగ్గు ప్రవీణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల మూలంగా నేడు 24 గంటల విద్యుత్ సరఫరా

### -భువనగిరిలో జరిగిన విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి





భువనగిరి, ప్రభాతవార్త : విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల కారణంగా రైతాంగానికి పరిశ్రమలకు వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిచగలుగుతున్నమని భువనగిరి జిల్లా పరిషత్ ఎమిలినేటి సందీప్‌రెడ్డి భువనగిరిలో జరిగిన విద్యుత్ విజయోత్సవ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విజయోత్స కార్యక్రమం రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ శ్రీనాధ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు జాతీయ గీతాలాపన చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ ధివారీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ .. విద్యుత్ రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల మూలంగా జరుగుతున్నదని అన్నారు. సాధించుకున్న అనంతరం సిఎం కేసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో విద్యుత్ రంగంలో ఎంతో ప్రగతిని సాధించామన్నారు. 2014 తరువాత నెలసరి వినియోగం రెట్టింపు అయ్యిందని అయినా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఉచిత విద్యుత్ అన్ని రంగాల వర్గాల వారికి విద్యుత్ రాయితీలు అందిస్తుందని 2014 ముందు పరిశ్రమలకు పవర్ హాలిడే పవర్ కట్ ఉండేదని ఇలాంటి పరిస్థితులు దాటి పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామంటే ఆ ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ అన్నారు. అలాగే విద్యుత్ సరఫరాలో రైతాంగానికి మెరుగైన సత్వర సేవలు అందించడం జరుగుతుందని జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల నుండి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడంలో రాష్ట్ర ప్రభుత్వం సాగు నీటి విద్యుత్ రంగంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు లేనని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ .. అన్ని రంగాలలో విద్యుత్ రంగం పెరిగిందని కనెక్షన్లు పెరిగాయని అలాగే ప్రభుత్వం అన్ని రంగాలలో రాయితీ సబ్సిడీలు అందిస్తుందని తెలిపారు. రైతాంగానికి కల్పిస్తున్న ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విద్యుత్ వినియోగాన్ని విధా చేసుకోరాధని తద్వారా చాలా నష్టాలు జరుగుతాయని అన్నారు. ఈ విజయోత్సవ సభలో అదనపు కలెక్టర్ దీపక్ ధివారీ మున్సిపల్ చైర్మన్ ఇనబోయిన ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీర్ల మల్లయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా. అమరేందర్‌గౌడ్, జిల్లా ట్రాన్స్ కో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనాధ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల క్రిష్ణయ్య, అధికారులు డీఈటీ శ్రీనివాస్‌చారి, ఎస్ఏవో బాలచంద్రుడు, ఏడీసీ సత్యప్రకాస్, ఏడీ ఆనంద్‌రెడ్డి, బండారు శ్రీనివాస్, టీఎస్ ట్రాన్స్ కో, ఏడీ ప్రసాద్, విద్యుత్ అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించి రైతు సంబరాలు జరపండి: బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రల్లో ఎక్కడ చూసిన రైతుల వద్ద కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే ఈ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవం జరుపుకోవడం ఇది సిగ్గుచేటని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఐలయ్య అన్నారు. ఆత్మకూరు మండల పార్టీ కార్యాలయంలో ఓ సమావేశంలో ప్రభుత్వంపై మండిపడ్డారు. దశాబ్ది ఉత్సవాలు కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు లాగా మారాయని, రైతులకు ఎలాంటి ఉపయోగం లేని కార్యక్రమాలు నిర్వహించారాని అన్నారు. గ్రామాలలో ఉన్న రైతు వేదికలు కేవలం ఆర్భాటాలకే ఉన్నాయికానీ, ఏ రైతులకు ఏరకంగా ఉపయోగపడటం లేదని అన్నారు. ప్రజాధనం తోటే మరొకసారి ఓట్లు దండుకోవాలని దశాబ్ది ఉత్సవాలను జరుపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రుణమాఫీ చేస్తా అన్న కేసీఆర్ రుణమాఫీ చేయకపోవడం చాలా బాధా కరమని అన్నారు. రైతు వేదికలలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఏ ఒక్క రైతు పాల్గొనకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే పాల్గొన్నారని మండిపడ్డారు. రైతు దినోత్సవాన్ని రైతు వారోత్సవాలను చేసే నాయకుడివే అయితే వెంటనే ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు వేదికలలో నిర్వహించి కార్యక్రమంలో ప్రోటోకాల్ మరచి ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్టేజిపై కూర్చోవడం విడ్డూరంగా ఉందని, ఇది కేవలం బిఆర్ఎస్ పార్టీ సమావేశంగా ఉందని బీర్ల ఐలయ్య మండిపడ్డారు.

# ఘనంగా రావి నారాయణరెడ్డి జయంతి

### -రావి ఆశయాలను నెరవేర్చుదాం

### -డీసీసీ అధ్యక్షులు కుంభం

భువనగిరి ప్రభాతవార్త : రాజకీయ ఉద్దండుడు సాయుధ పోరాట యోధుడు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు రావి నారాయణరెడ్డి 117వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డిపల్లిలోని రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన స్మారక స్థూపాన్ని ప్రత్యేకంగాలంకరించి సీపీఐ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. భూ స్వామ్య కుటుంబంలో పుట్టిన పేద ప్రజల కోసం సేవ చేయాలనే సంకల్పంతో రెడ్డి కమ్యూనిస్టుప పార్టీని ఎంచుకుని తనకున్న 500ల ఎకరాల భమిని వ్యవసాయ కూలీలకు పేద ప్రజలకు పంపిణీ చేసిన గొప్ప మానవతావాధి పేదల నాయకుడు రావి నారాయణరెడ్డి అని అన్నారు. ఆయన పార్లమెంట్‌కు పోటీ చేసి అప్పటి భారత ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్లు సాధించి రికార్డు సృష్టించిన రావికి ప్రజలులు ఎంత ఉంటుందో ఈనాటి నాయకులు అర్ధం చేసుకోవాలన్నారు. ఆయన ఆశలను నెరవేర్చడానికి నేటితరం నాయకులు పనిచేయాలన్నారు. సీపీఐ పార్టీ నాయకులు వేపాల అశోక్ మాట్లాడుతూ .. కామ్రేడ్ రవి నారాయణరెడ్డి అత్యంత పెద్ద ఆరణ జిల్లా జిల్లా నాయకులు ఆనాటి నిజాం నవాబు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రజలను కాపాడిన యోధుడని ఆయన ఆశలు నెరవేర్చడానికి పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భావి నారాయణరెడ్డి, కుటుంబసభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## యాదాద్రిలో మద్యం సేవించి వాహనం నడిపినవారికి జరిమానా



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వారు 74 మంది వ్యక్తులకు లోక్ అదాలత్‌లో భాగంగా సోమవారం ఆలేరు జెఎఫ్‌సిఎం కోర్టు జరిమానాలు విధించడం జరిగింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 74 మందికి కేవలం రూ.2వేలు జరిమానా విధించారు. జరిమానా మొత్తం రూ.1,48,000 వీటిలో టూవీలర్స్ 23, త్రి వీలర్స్ 1, ఫోర్ వీలర్స్ 50 ఉన్నాయి. డ్రంక్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక్ డ్రైవ్ వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కలిగించడం జరిగింది అని యాదాద్రి ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## మరణించిన వ్యక్తికి మరలా ఓటు నమోదు చేయమంటున్నారు



రాజాపేట ప్రభాతవార్త: మరణించిన వ్యక్తి ధ్రువీకరణ పత్రం లేకుండా తొలగిస్తే తిరిగి ఓటు నమోదు చేయాలని తహసీల్దార్ ఆదేశిస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని బిఎల్ఓలు సోమవారం నాయబ్ తహసీల్దార్ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. బిఎల్ఓలు వినతిపత్రం అందించిన అనంతరం వివరాలు తెలిపారు. మరణించిన వారి వివాహం జరిగిన వారి, డబుల్ ఓట్లు ఉన్నవారి ఓట్లను ఇంటికి వెళ్లి స్వయంగా నిర్ధారించుకొని తొలగించామని చెప్పారు. కాగా నిబంధనల ప్రకారం అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జతపరిచి తొలగించాలని తహసీల్దార్ పొదిల రవికుమార్ తెలియజేస్తున్నట్లు చెప్పారు. లేనిపక్షంలో తిరిగి ఓటు నమోదును చేపట్టాలని, లేకపోతే ఫామ్ సిక్స్ ద్వారా నమోదు చేయాలని ఇది సబబు కాదని వారు తెలిపారు.

## దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ సునీత



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి ఎడవ వార్డులో దుర్గమ్మ దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, వీరి వెంట యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమందర్, పట్టణ అధ్యక్షులు పెరుమెల్లి శ్రీధర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో బడిబాట ర్యాలీ



రాజాపేట ప్రభాతవార్త: మండలంలోని రఘునాధపురం గ్రామంలో సోమవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు. దాతల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవలు, వసతులను ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 5 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ విజయోత్సవ దినోత్సవం

హుజూర్‌నగర్ జూన్ 5 ప్రభాతవార్త



పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల విద్యుత్ విజయోత్సవ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తలసరి విద్యుత్‌శక్తి వినియోగం 70శాతం పెరిగి దేశంలోనే అగ్రగామిగా ఉన్నదని, ఇది అభివృద్ధికి సూచికగా ప్రజలందరు గుర్తిస్తారని తద్వారా తెలంగాణలో సౌకర్యవంతమైన జీవన విధానానికి అద్దం పడుతుందని తెలియజేశారు. నియోజకవర్గంలో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత నేటి వరకు రూ.473 కోట్ల నిధులతో విద్యుత్ సరఫరా, సబ్‌స్టేషన్లు, కొత్త లైన్లు ఏర్పాటు మొదలైనటువంటి మౌలిక సదుపాయాల మీద ఖర్చు చేసి 24గంటలు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. 20వేల కొత్త కరెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో నియోజకవర్గంలో చిన్న చిన్న సబ్‌స్టేషన్లు ఉండేవని నేడు 330, 440 కెవి సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహ వినియోగానికి నిరంతరం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 48వేల ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారన్నారు. వ్యవసాయ బోర్లకు ఆటోస్టార్టర్‌ను తొలగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం 24 గంటల విద్యుత్‌అందిస్తూ తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు సవాల్ చేస్తుందని, దీనికి కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన విధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల ఇంఛార్జ్ డిపివో యాదయ్య, ఎంఆర్‌వోలు, ఎంపిడివోలు, విద్యుత్‌శాఖ డీఈ వెంకట కృష్ణయ్య, ఏఈలు, నియోజకవర్గ విద్యుత్‌శాఖ అధికారులు, విద్యుత్ వినియోగదారులు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి: మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య

కేతేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:

గంగదేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్యఅన్నారు. సోమవారం నాడు కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో గంగదేవమ్మ పండుగ (జాతర) సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాస్ వెంకయ్య మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషంగా, ఆయురారోగ్యాలతో కలిసి ఉండాలని తెలిపారు. గ్రామంలో గ్రామ దేవతల పండుగలతో ఐక్యత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాస్ శ్రీధర్, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, కేతేపల్లి ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కొత్తగా ఎగ్జామ్ నిర్వహించే పద్ధతిని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని

### -సిఐటియు డిమాండ్

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా కొత్తగా ఆశలకు ఎగ్జామ్ నిర్వమించే పద్ధతిని రద్దు చేయాలని సోమవారం పోచంపల్లి మెడికల్ ఆఫీసర్ యాదగిరికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఆసుపత్రిలో డెలివరీ చేయడం ద్వారా మత శిశు మరణాలను తగ్గించడంలో ఆశ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇంకా అనేక ఆరోగ్య సేవలను అందిస్తున్నారని అన్నారు. ఎన్ని పనులు నిర్వహిస్తున్న ఇంత సీనియరిటీ ఉన్న ఆశా వర్కర్లను కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామని ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశ వర్కర్స్‌గా సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశాలను విధుల నుండి



తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అత్యంత దుర్మార్గమని, ఇది ఆశాలకు నష్టం కలిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పారితోషికం లేని అదనపు పనులను ఆశలతో చేయించకూడదని, టీబీ లెప్రసి, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, ఆశలకు పని భారం తగ్గించాలని, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులను వెంటనే ఇవ్వాలి 32 రకాల రిజిస్టర్స్‌ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని జిల్లా ఆసుపత్రులలో ఆశలకు రెస్ట్ రూమ్‌లను ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఆశలకు ప్రస్తుతి సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుగ్గ లక్ష్మయ్య, శివ పాల్గొన్నారు.

## అవినీతిని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే

### -సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ గ్రామపంచాయతీలో అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే అని సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ విమర్శకులకు సవాల్ విసిరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ గదిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉపసర్పంచ్ మైసోళ్ల మచ్చగిరి తనపై అవినీతి ఆరోపణలు చేయడంలో ఎలాంటి నిజంలేదు అని అన్నారు. జాయింట్ చెక్ పవర్ ఉండడంతో సర్పంచ్, ఉపసర్పంచ్ ఇద్దరి సంతకాలు లేకుండా ఎలా డబ్బులు డ్రా చేస్తామని ప్రశ్నించారు. ఒకే ఒక మెనేజర్ నిధులు మాత్రమే సర్పంచ్ ద్వారా డ్రా అవుతాయి అని, అజ్ఞానంతో మాట్లాడమే అని అన్నారు. 6 కోట్లు నిధులతో 3 కోట్లు మాత్రమే ఎండి రికార్డులు ఉన్నాయి. మిగిలిన రూ.3కోట్లకు అన్ని రశీదులు ఉన్నాయని, గ పాలకుల సమయంలో వెలసిన వెంచర్లలో జరిగిన అక్రమాలు ఇప్పుడు చేశారు అని అనడం ఎంత వరకు సమాజసం అని అన్నారు. ప్రతి దాంట్లో



కమిషన్ ఇవ్వక పోవడంతో అవివేకంతోట మాట్లాడుచున్నాడు. పారిశుధ్య కార్మికులు ఎస్‌టీఓ నుండి జూతాలు రాకుండా, వారి బాధలు చూసి జీతాలు ఇవ్వడానికి సంతకం చేయకుండా కమిషన్ అడగడం ఎమిటని, ఇంటి పర్మిషన్ కోసం ఎం.సత్యయ్య వద్ద, ఎం.శంకర్ వద్ద డబ్బులు వసూలు చేసి గ్రామపంచాయతీకి ఇవ్వకుండా ఆరోపణలు చేస్తున్నారనడం ఎంతవరకు సమాజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి. ఖలీద్, మాదాసు యాదగిరి, పల్లెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కరెంట్ కోతలు లేని ఒక రాష్ట్రం తెలంగాణ

### -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నిర్వహించిన ఆలేరు నియోజకవర్గ విద్యుత్ ప్రగతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామ కృష్ణారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్య కోతల నుంచి నిరంతర వెలుగుల ప్రస్థానానికి చేరుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినానాడు అవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చు కుంటూ, విద్యుత్తు రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి, దేశానికే దారిచూపే టార్చ్ బేరర్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. జిల్లా ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి.అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఈ మల్లికార్జునరావు, డీఆర్‌డీవో నాగిరెడ్డి, ఆలేరు నియోజకవర్గంలోని



మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ ఎంపీటీసీలు జెన్నాయికోడె నగేష్, యాసా కవిత ఇంద్రారెడ్డి ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ట్రాన్స్‌కో ఏ.ఈ.ప్రభాకర్‌రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయానికి బ్యాటరీతో నడిచే మూడు వాహనాలు విరాళం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు యాదగిరిగుట్ట బ్రాంచ్ ఎస్‌బిఐ బ్యాంకు వారు మూడు బ్యాటరీలతో నడిచే వాహనాలను విరాళంగా ఇచ్చారు. ఈ వాహన విలువ ఒక్కొక్కటి రూ.7లక్షలు కాగా మొత్తంగా మూడు వాహనాలకు కలిపి రూ.21లక్షల విలువ చేస్తుందని తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చి కొండపైకి నడవడానికి వీలు లేక ఇబ్బంది పడే భక్తుల కోసం ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగుల కోసం ఈ వాహనాన్ని కొండ పైన బస్టాండ్ ప్రక్కన గల ఘాట్ రోడ్డు నుండి ఆలయ మాడవీధుల వరకు భక్తులను సురక్షితంగా చేర్చడానికి ఉపయోగించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాల యాదగిరిగుట్ట బ్రాంచ్ ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ చేతుల మీదుగా ఆలయ ఈఓ. గీతారెడ్డికి అందజేశారు.





# 9 ఏండ్లలో రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందింది

### గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూన్ 5:

గత తొమ్మిడి సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్‌లు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హాలియాలోని లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో విద్యుత్ విజయోత్సవాల వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. గతంలో కరెంటు కష్టాలు ఎన్నో చూసామని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరిగే ఎండిన వరిపంట, మొక్కజొన్న, మిర్చి మొక్కలతో ప్రతిపక్షాల నేతలు నిరసనలు చేసే వారని, ఇప్పుడు అపరిస్థితి లేదని, ప్రతిపోగలకు పనే లేదన్నారు. గతంలో పవర్ హాలిడేస్ కారణంగా చాలా పరిశ్రమలు మూతపడ్డాయని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నో పవర్ హాలిడేస్



అన్నారు. విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. అనంతరం విద్యుత్ రంగంలో అనేక సేవలు అందించిన ఉద్యోగస్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్ అందజేశారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్రల మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, కర్ణ బ్రహ్మానందరెడ్డి, స్పెషల్ అఫీసర్ పీడీ రాజ్‌కుమార్, విద్యుత్ డీఈ దేవకుమార్, ఏడీ జ్యోతికుమార్, ఏఈలు బాలునాయక్, దాసయ్య, సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బహునూత నరేందర్, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, చెరుపల్లి ముత్యాలు, పోలే డేవిడ్, దూళిపాల రామ చంద్రయ్య, పాశం శ్రీనివాసప్రెడ్డి, మెండే సైదులు, ఎంపీటీసీలు, మార్కెట్ వైస్ చైర్మన్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, మున్సిపాల్ కౌన్సిలర్లు, కోఅప్షన్ మెంబర్లు , విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలనుంచి రిటైర్డ్ కావడం లేదు

### - హుజూర్‌నగర్ ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేస్తున్నా

### పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్ళచెరువు జూన్ 5 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్త పోషం నర్సిరెడ్డి ఇంటిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత_్మకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల నుం చి రిటైర్డ్ కావడం లేదని, పుకార్లను, తప్పుడు వార్తలను నమ్మవద్దని, హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, భారీ మెజార్టీతో గెలుస్తానని అనా న్నరు. బిఆర్ఎస్ పాలనలో రూ.4లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వములు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను సుదీర్ఘంగా విమర్శించారు. ఈ సమావేశంలో యరగాని నాగన్నగౌడ్, కొట్టె పద్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావు, ఇరిగెల రామకృష్ణా రెడ్డితోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నేరేడుచర్లరూరల్ జూన్ 5 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక ్కలు నాటి పరా ్యవర ణాన్ని పరిరక్షించాలని జానల్‌దిన్న ప్రాథమిక పాం౼శాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డిలు అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జానల్‌దిన్న గ్రామంలో ప్రధాన రహదారి వెంట మొక ్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ నాటుతున్న మొక్కలు భావితరాల వారికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ల నాగార్జున, వెంకటేష్, పవన్, సైదులు తదితరులు పాల్గొనా న్నరు.

## స్వామి వారికి విరాళం అందజేత

హాలియా, ప్రభాతవార్త. జూన్ 5:

అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లీఖార్జున సావమి దేవాలయలో నిత్యం దూప, దీప, నైవేద్యంకు 4,11,116 రూపాయలను చేగొండి లక్ష్మమ్మసత్తయ్య కుమారులు డాక్టర్ చేగొండి మధురాదర్(యూఎస్ఏ), చేగొండి నాగార్జున ఇంటలిజెంట్ డీఎస్పీ, చేగొండి రంజిత్‌కుమార్ న్యూరో సర్జన్‌లు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా అలయ కమిటీ నిర్వాహాకులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించారు.

## ముగిసిన వెంకటేశ్వరశర్మ అంత్యక్రియలు

మేళ్ళచెరువు జూన్ 5 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం బ్రాహ్మణ అర్చక సంఘ దిగ్గజం, శ్రీస్వయంభు శంభులింగేశ్వరవి శ్రాంత ప్రధాన అర ్చకులు కొంకపాక వెంకటేశ్వరశర ్మ అంతిమ యాత్ర, అంత్యక్రియలు వేలాదిమంది పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్రాహ్మణ సంఘాల పెద్దలు, బంధుమిత్రులు, వేలాదిమంది స్థానిక ప్రజల సమక్షంలో విషాద హృదయాలతో, విషణ్ణవదనంతో అంత్యక్రియల కార్య క్రమాలు శాస్రోక్తంగా జరిగాయి. భారీ సంఖ్యలో ఉన్న అభిమానులతో, భక్తులతో అంతిమయాత్ర ఊరేగింపు కార్యక్రమం భారీ స్థాయిలో జరిగింది. వెంకటేశ్వరశర్మను చివరిసారిగా చూసేందుకు ఇంటిప్రాంగణం, వీధులు పట్టకుండా భారీ సంఖ్యలో అభిమానులు, ప్రజలు తరలివచ్చి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి



నివాళులర్పించి సంతాప సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాలలో పార్లమెంట్ సభు ్యలు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, వివిధ హోదాలలో ఉన్న పెద్దలు పిల్లుట్ల రఘు, పోషం వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, వీరారెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొల్లు దామోదర్‌రావు, జనమంచి శ్రీనివాసశర్మ, మ ంత్రిప్రగడ శశిధర్, రమేష్, డాక్టర్ శ్రీనివాస్, కొట్టె పద్మసైదేశ ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, పందిళ్లపల్లి శంకరరెడ్డి, వ్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, కొండారెడ్డి, మాశెట్టి అనంతరాములు, ఒరుగంటి నాగేశ్వరరావు, తవిడిశెట్టి నాగేశ్వరరావు, గోళ్ల సంగయ ్య, అక్కిరాజు యాదగిరి, సంపత్ కుమార్, రొంపిచర్ల రఘురామ చ క్రవర్తి, పసుపులేటి మల్లికార్జున్, బొగ్గారపు వీరభద్రరావు, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష ్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, వరప్రసాదాచారు ్యలు, నారాయణశర్మ, శ్రీనివాసాచార్యులు, సోమయాజులశాస్త్రి, నర్సింహమూర్తిశర్మ, వెంకటరమణశర్మ, నర్సింహాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ఆనెపు బ్రహ్మాం, భారీ సంఖ్యలో బ్రాహ్మణ సంఘాలపెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

హాలియా, ప్రభాతవార్త. జూన్ 5:



బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను పొందాలని జిల్లా సెక్టోరల్ అధికారులు రామచంద్రయ్య, వంగూరి వీరయ్యలు తెలిపారు. సోమవారం అనుముల మండలం పాలెం గ్రామంలో ఫ్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్తులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, రెండు జతల ఏకరూప దుస్తులను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మన ఊరు మన బడి పథకంలో భాగంగా మన పాఠశాలలో ప్రతి తరగతి గదిలో డ్యూయల్ డెస్క్ బెంచీలు, లైట్స్, ప్యాన్స్ తాగునీటి సౌకర్యం కల్పిస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీషు, తెలుగు మాధ్యమంలో చక్కని విద్యను అందిస్తున్నారని తప్పనిసరిగా మీ పిల్లలను మన ఊరు పాఠవాలలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిళ్లకంటి లక్ష్మిశ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకటమ్మవెంకన్న, ఎఎంసీ చైర్మన్ మామిడి రామాంజి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకన్న, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా దీవించాలి

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్లటౌన్ జూన్ 5 ప్రభాతవార్త



గంగమ ్మ తల్లి ప్రజలందరినీ చల్లగా దీవించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. సో మవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో గంగమ్మతల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. యాదవుల ఇలవేల్పు గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. మొదట ఎమ్మెల్యేకు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మినారాయణ, సహకార సంఘం చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంతు శ్రీనివాస్‌గౌడ్, సర ్పంచ్ వాణి శ్రీరామ్మూర్తి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకుల జగతయ్య, యూత్ అధ్యక్షులు నందిపాటి హిందుజ, సుదర్శన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణం ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త. జూన్ 5:

హాలియా మున్సిపాలిటీ 11వ వార్డులో కల్వర్టు నిర్మాణాన్ని వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వ్రర వెంకట్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. వార్డులోని రాంచంద్రనగర్ నాగార్జున విష్ణుమూర్తి ఇంటి నుంచి అకుల ఈదమ్మ ఇంటి వరకు ఇప్పటి వరకు రోడ్డు, కల్వర్టు నిర్మాణం లేకపోవడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుండడంతో సమస్య గుర్తించి ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 14, 15 ఫైనాన్స్ నిధుల నుంచి 2 లక్షల రూపాయలతో నూతన సీసీ డ్రైన్, కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన వసతులు

*నేరేడుచర్లరూరల్ జూన్ 5 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకుదీటుగా మెరుగైన వసతులు ఉన్నాయని దిర్శి ంచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. సోమవారం నేరేడుచర్ల మండల ం దిర్శించర్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కరప త్రాలు పంపిణీ చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం మన ఊరు, మనబడి కార్యక్రమంలో పాఠశాలలో అన్ని సౌకర్యాలు సమకూరి ్చ అందంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కట్ట మాధవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయకుమారి, కోటిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరశర్మ మృతి తీరని లోటు

**- ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*మేళ్ళచెరువు జూన్ 5 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం కొంకపాక వెంకటేశ్వరశర్మ అంతిమ యాత్రలో, అంత్యక్రియలలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడి ్డలు మాట్లాడుతూ వెంకటేశ్వరశర్మ మృతి లక్షలాది మంది భక్తులకు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలకు తీరని లోటని ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా సతీష్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

*చింతపల్లి,5జూన్,ప్రభాతవార్త:*



చింతపల్లి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా డి.సతీష్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బాలకృష్ణ సూర్యాపేట జిల్లా మఠంపెల్లి పిఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా సహించేదిలేదని,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## పీపుల్స్ మార్చ్‌ను విజయవంతం చేయాలి

*చింతపల్లి, 5జూన్,ప్రభాతవార్త:*

జూన్ 7 వ తేదీనుండి 10వ తేదీవరకు నియోజకవర్గంలో కొనసాగే సీఎల్పీనేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, దూదిమెట్ల విజయ్‌కుమార్, మల్లారెడ్డి , అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా, ధ్వజస్థంబం ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 5:*



అనుముల మండలం హాజారీగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున సావమి దేవాలయ విగ్రహా, ధ్వజ స్థంబం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భగత్‌ను, అలయ కమిటీ నార్వహాకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రారష్ట మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, ఎన్నమల్ల సత్యం, మన్నెం కృష్ణమూర్తి, మన్నెం వెంకటేశ్వర్లు, కుంటిగొర్ల పాపయ్య, రామలింగయ్య, రవీందర్‌రెడ్డి, రాములు, మజ్జిగపు వెంకట్‌రాంరెడ్డి, భాస్కర్, నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు, దోరేపల్లి వెంకన్న, కుంటిగొర్ల శ్రీను, సండ్రాల వెంకన్న, రాము, అలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభకు తరలిన విద్యుత్ ఉద్యోగులు

**నాణ్యమైన విద్యుత్ సరఫరాకే మా ప్రాధాన్యత**

*తిపురారం,5,జూన్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వినియోగాదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే మా లక్ష్యం అని మండల విద్యుత్ ఏఈ ఎన్.రవీందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విజయోత్స వ సభకు విద్యుత్ అధికారులు,సిబ్బంది సోమవారం మండల కేంద్రంలో ద్విచక్ర వాహనర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలికి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అనుముల అనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఈ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు,గృహ, వాణిజ్య వినియోగదారులు సంస్థకు సహకరించి మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను వినియోగించు కోవడంతోపాటు సకాలంలో బిల్లులు చెల్లించి, సమస్యలు ఉంటే తెలియజేసి అవసరమైన సహాయ సహకారాలు అందించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సబ్ ఇంజనీర్ పవన్‌కుమార్, ఏఎల్ఎంలు రెహమాన్, రవినాయక్, మధుసూదన్, లైన్‌మెన్లు మురళి, ఇస్తారి, కోటేశ్వర్‌రావు, వరంధాములు, నరసింహారావు, రషీద్, జెఎల్ఎంలు సైదానాయక్, శీనునాయక్, సిబ్బంది సంతోష్, శ్యామ్‌సుందర్ రెడ్డి, సైదులు, నాగు, శ్రీనివాస్, తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# లింగమంతుల స్వామి,పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

*చింతపల్లి,5జూన్,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ లింగమంతుల స్వామి,పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ శ్రీ లింగమంతుల స్వామి,పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరిరావు, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ఉజ్జిని లక్ష్మణ్‌రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, ప్రచార కార్యదర్శి విజమూరి రవి, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, యూత్ అధ్యక్షులు ఉజ్జయిని నర్సింహారావు, కుంభం శ్రీశైలంగౌడ్, సిమర్ల శ్రీను యాదవ్, రమావత్ మాంత్యనాయక్, ఆంగోతు రవి, వడ్లకొండ ముత్యాలు, ఎరుకల మహేష్, అనిల్,పర్వతాలు, మొండె వెంకటయ్య, వడ్లకొండ సాయన్న,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుర్మేడ్ జిల్లాలో బడిబాట కార్యక్రమం

*చింతపల్లి,5జూన్,ప్రభాతవార్త:*



జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా మూడవరోజు కుర్మేడు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ,కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలను పంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపాల వాణి మాట్లాడుతూ మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో వచ్చిన మార్పు ,ఆహ్లాదకర వాతావరణం గురించి తల్లిదండ్రులకు వివరించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారానే మంచి విద్య అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు స్వర్ణ,జాకీరా, రేణుక, శోభ, కష్ణవేణి, ప్రేమలత, మోహన్‌లాల్, సంగీత, సునీత, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య లేని రాష్ట్రంగా తెలంగాణ : ఎమ్మెల్యే కూసుకుంట్ల



చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే విద్యుత్ సమస్య పూర్తిగా తగ్గిపోయిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వలిగొండ రోడ్డులోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్ లో విద్యుత్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యుత్ సరఫరా పూర్తిగా నిల్చిపోతుందని సమైక్యవాదులు కుట్ర పన్నారని, సిఎం కేసిఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ సమయంలోనే విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ సాధించుకున్న దశాబ్ద కలంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసుకున్న పవర్ ప్లాంట్లు, రైతులకు ఉచితంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా కోసం తీసుకువచ్చిన సంస ్కరణలు, విద్యుత్ ప్రగతిని వివరించారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో సమర్ధవంతమైన విద్యుత్‌శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతున్నాడని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ కృష్ణారెడ్డి, మునుగోడు నియోజవకర్గంలోని ట్రాన్స్ కో అధికారులు, చౌటుప్పల్, నారాయణ పురం, మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ సరఫరాతో వ్యవసాయం పండుగలా మారింది

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ,5జూన్,(ప్రభాతవార్త:

దేశంలోఎక్కడా లేనివిదంగా 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండటంతో తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లోజరిగిన దశాబ్ది వేడుకలలో భాగంగా తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాకముందు విద్యుత్ కోతలతో ప్రజలు సతమతమయ్యేవారని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత నిరంతర విద్యుత్ ప్రజలకు అందించడంతో పాటు బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్ పథకాలను సైతం ముఖ్యమంత్రి కెసిఆర్ అమలులోకి తేవడం గర్వకారణమన్నారు. కుల వృత్తులను నమ్ముకొని జీవిస్తున్నవారికి కెసిఆర్ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళిత ,గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి నెల 101యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్‌డివో గోపిరాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపిపిలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, ప్రతాప్‌రెడ్డి, పద్మహన్మనాయక్, దూదిపాల రేఖరెడ్డి, జెడ్పిటిసిలు ప్రవీణ వెంకట్‌రరెడ్డి, రైతు బంధు అధ్యక్షులు విద్యాసాగర్‌రావు, లింగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, ముత్యాలమ్మ రాములు, సర్పంచులు నేనావత్ శీను నాయక్, మల్లారెడ్డి, అంజిరెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

బీబీనగర్, జూన్ 5 ప్రభాతవార్త



ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచి కనీస వేతనం ఇవ్వాలని, ఆశాలకు పరీక్షలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష ్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కొండమడుగు, బీబీనగర్ సిహెచ్‌సి సెంటర్లల్లో జరిగిన ఆశా డే లో పాల్గొని వైద్యాధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కొత్తగా పరీక్షలను నిర్వహిస్తామని, ఉత్తీర్ణత సాధించిన వారికిపే ఆశా వర్కర్లుగా సర్టిఫికేట్ ఇస్తామని చెప్పడం వారిని విధుల నుంచి తొలగించడంలో కుట్ర అన్నారు. సీనియార్టీ తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. జూన్ 15న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వమించే ధర్నాకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఆశా యూనియన్ నాయకులు ఉడుత భవాని, కొండమడుగు పిహెచ్‌సి అధ్యక్షురాలు అనిత, ప్రదాన కార్యదర్శి బెజవాడ ఉప్పలమ్మ, ప్రజా సంఘాల నాయకులు ఎల్లంల సత్యనారాయణ, నాయకురాల్లు సరిత, సుజాత, అఉరాధ, కస్తూరి, గు ర్రం బాలమణి, అనిత, లావణ్య తదితరులున్నారు.


# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి

చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని దివీస్ సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.రామకృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం పరిశ్రమ ఆవరణలో కలిసి ప్లాస్టిక్ నిషేదంపై ఇహెచ్ఎస్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో ఆయన సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకంను తగ్గించాలని, సమాజంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ ఉపాధ్యక్షులు గుమ్మడి హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, జిఎం పెండ్యాల సుధాకర్, వివిధ విభాగాల అధికారులు, సంస్థ ఉద్యోగులు, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు తదితరులున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. నివాస ప్రాంతాల్లో తమవంతుగా మొక్కలు నాటాలన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ఉపయోగించరాని ప్రజలకు విజ ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, ఇంచార్జీ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఇంచార్జీ సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త కబీర్ దాస్

దేవరకొండ,5జూన్,(ప్రభాతవార్త:



సమసమాజ స్థాపనకు పాటుపడ్డ గొప్ప సంఘ సంస్కర్త కబీర్‌దాస్ అని మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ అన్నారు. సోమవారం కబీర్‌దాస్ 624వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల జెఏసి డివిజన్ కమిటి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబీర్‌దాస్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, పొట్ట మురళి, ఎర్ర ఆంజనేయులు, శ్రీరామదాసు, వెంకటాచారి, అంజయ్య, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారని సంబురాలు: కొలిచెల్మె శ్యామ్

బీబీనగర్, జూన్ 5 ప్రభాతవార్త



తెలంగాణలోని సబండ వర్గాలకు న్యాయం చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వం హాడావిడి చేస్తూ సమరాలు చేయడమేమిటని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొలిచెలి ్మ శ్యామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా ఉచిత ఎరువుల ఇస్తామని చెప్పి మోసం చేసినందుకు రైతు దినోత్సవ సంబరాలు చేశారా అని ప్రశ్నించారు. ధరణితో రైతులు ఇబ్బందులు పడుతున్న రైతుల ఆరుగాలం కష్టపడి తమ ధాన్యాన్ని ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలకు తరలించిన ప్రభుత్వం ఇప్పటికీ కొనగుఒలు చేయకపోవడం ఏమిటన్నారు. కొంత మంది రైతుల ధాన్యాన్ని కొనగుఒలు చేసి ఇంకా వారికి డబ్బులు చెలి ్లంచకపోవడం రైతులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు ఏం పాపం చేశారని వారిని ఇబ ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న బిఆర్ఎస్ రైతుల బ్రతుకులతో ప్రభత్వం చెలగాటమాడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనగుఒలు చేయాలని, కాంటాలు అయిన వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు.

# శివ కుటుంబానికి అండగా ఉంటా

## ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త

అనారోగ్యంతో అకాల మరణం చెందిన పట్టణకేంద్రంలో నివసిస్తున్న కంచర్ల శివకుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం శివకుమార మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.శివకుమార్‌కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబం కావడంతో వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, వీసం బాలరాజు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న

నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త

అన్నం కడుపు నింపితే రక్తదానం ప్రాణాన్ని నిలుపుతుందని నమ్మి ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి.ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం కాకుండా నిజజీవితంలో ఆచరించి అందరికీ ఆదర్శంగా నిలిచారు శ్రీకాంతాచారి.ప్రతి వ్యక్తి 90 రోజులకు ఒక సారి రక్తదానం చేయోచ్చు అని తెలుసుకున్న మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన 28 సంవత్సరాల శ్రీరామోజు శ్రీకాంత చారి ప్రతి 90 రోజులకు ఒక సారి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నారు.ఇప్పటికీ 31 సార్లు రక్తదానం చేశారు.సోమవారం కామినేని ఆస్పత్రిలో 31వ సారి అత్యవసరం అని తెలిసి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసరం ఉన్న ఎవరికైనా తనవంతు సహాయంగా రక్తదానం చేస్తున్నాని అన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఉత్పత్తి




**విద్యుత్ వినియోగంలో తెలంగాణ టాప్**

**తొమ్మిదేళ్లలో అద్భుమైన విద్యుత్ విజయాలు**

**విద్యుత్ దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని, తొమ్మిదేళ్లలో విద్యుత్ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించినట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రగతి సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జాతీయ తలసరి వినియోగంతో పోల్చి చూస్తే రాష్ట్రంలో 69.40 శాతం విద్యుత్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సృష్టించిన అద్భుతంగా పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో చీకట్లు మాయమయ్యాయని స్పష్టం చేశారు. 7778 మెగావాట్ల ఉత ్పత్తి నుండి 18567 మెగావాట్లకు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. సంచలనాత్మక నిర్ణయాలతో విద్యుత్ రంగం అభివృద్ధిపథంలో పయనిస్తుందన్నారు. తెలంగాణకు విద్యుత్ ట్రాన్స్‌మిషన్‌కు తగిన వెసులుబాటు ఉందన్నారు. 2014కు ముందు 24 గంటల విద్యుత్ ఇవ్వడం ఎందుకు సాధ్యపడలేదో ఇప్పుడు ఎలా సాధ్యమవుతుందో ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి నష్టం వాటిల్లకుండా విద్యుత్ సరఫరా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విమర్శలు చేసే వారికి విద్యుత్ రంగంలో సాధించిన విజయాలు చెంపపెట్టు లాంటిదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను మంత్రి తిలకించారు. కార్యక్రమానికి ముందు మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాస్ జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, ఎంపిపి రవీందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ట్రాన్స్‌కో ఎస్‌ఈ పాల్‌రాజ్, జడ్పీటీసి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** రాష్ట్రం ఏర్పాటుకు ముందు సరైన కరెంటు సరఫరా లేక ఇబ్బందులు పడినట్లు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రతి రంగానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతోందని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మిగార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లగొండ శాసన సభ నియోజకవర్గ విద్యుత్ విజయోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2014 ముందు కరెంటు ఎండిపోతున్న సరఫరా సరిగా లేక రైతులు పంట పండక, కండ్ల ముందే ఎండిపోతున్న పంటను చూసి ఆరుగాలం కష్టపడిన పంట చేతికి రాక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తెలంగాణ వచ్చాక మొదటి సంవత్సరం తొమ్మిది గంటలు, రెండవ సంవత్సరము నుండి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకున్న ప్రభుత్వమని ఆయన తెలిపారు. మన రాష్ట్రాల అవసరాలకు ఉపయోగపడే విధంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 40వేల కోట్లు ఖర్చుచేసి 18,567 యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నామని ఆయనతెలిపారు. అంతేగాక సౌర విద్యుత్ రంగంలో కూడా 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రైతులకు ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటును తెలంగాణ ప్రభుత్వం సంవత్సరంకు 10వేల ఖర్చు చేసి కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఉపయోగం వల్ల కేవలం రైతుల ఒకే కాక 50వేల పరిశ్రమలు వచ్చాయని, పార్మా కంపెనీలు, ఐటి కంపెనీలు, మొదలగు అన్ని రంగాల ప్రజలు ఉపయోగించుకొని తమ తమ రంగాలలో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో గుజరాత్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ఇప్పటికే అనేక గ్రామాలలో కరెంట్ లేక దీపాలతో కాలం గడుపుతున్నారని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటుతో పాటు పంట పెట్టుబడి సాయం కూడా అందజేస్తున్నామని దీనంతటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయాలే ముఖ్య కారణమని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ రంగంలో మనం సాధించన ప్రగతిని తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా 24 గంటల విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నది. విద్యుత్ శాఖ అని తెలిపారు. తలసరి విద్యుత్ ఉపయోగించుకొని అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతున్నామని ఆయన అన్నారు. గతంలో 2014కు ముందు తెలంగాణలో 7778వేల మెగావాట్ల విద్యుత్ ఉండగా, 2104కు తర్వాత 18567 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం అనేది 2140 యూనిట్లు కాగా దేశంలో తలసరి యూనిల్ మాత్రం 1255 యూనిట్లుగా ఉన్నదని ఆయన వివరించారు. ఉచిత విద్యుత్‌పై రైతు పొందుతున్న లాభాలను గురించి కనగల్ మండల దర్వేశిపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి నర్సింహారెడ్డి వివరించారు. అదే విధంగా రజక కులంకు చెందిన చెన్నయ్య, పవర్‌లూమ్ కార్మికులు బి. సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ లబ్ధిదారుడు లాలయ్య, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వలన వారు ఏ విధంగా లబ్ధి పొంతున్నా రు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పంకజ్‌యాదవ్, ఎంపిపిలు కరీంపాషా (కనగల్) విజయలక్ష్మి (తిప్పర్తి), జెడ్పిటిసి చెట్ల వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, విద్యుత్‌శాఖ, డి. ఈ. శంకరయ్య, కౌన్సిలర్లు ఊట్కూరివెంకట్‌రెడ్డి, పూజిత, శ్రీనివాస్, ఖయ్యూం బెగ్, యామ కవితా దయాకర్, మోహన్ బాబు, అధికారులు, విద్యుత్‌శాఖసిబ్బంది, పాల్గొన్నారు.

## సివిల్ సప్లయి చైర్మన్‌ను కలిసిన రేగట్టె



**నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ సివిల్ సప్లయి చైర్మన్ రవీందర్ సింగ్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పౌరసఫరాల పరంగా అందిస్తున్న సేవలు అందరికీ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ రహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండాలి - కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ప్రభాతవార్త :** పర్యావరణహిత జీవనశైలిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వరకు సాగిన పర్యావరణ హిత జీవనశైలిపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మొక్కలు నరకవద్దని, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించవద్దని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిద్దామని, ఇంధన వనరులను పొదుపుగా వినియోగించాలని, పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీలో జాబ్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు, యువకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలసంరక్షక సదన్‌లోని చిన్నారులు మొక్కల యొక్క ఔన్నత్యాన్ని తెలియజేసే కార్యక్రమాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కాలుష్య నివారఫై ప్రతిష్ట చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన



ఆంజనేయులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టీ.నాగిరెడ్డి, ఎస్.సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, కాలుష్య నివారణ మండలి అధికారి సజీనా, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా మార్కెటింగ్ అదికారి సబిత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలందరు సుభిక్షంగా జీవించాలి

**గంగమ్మ దేవతను మొక్కుకున్న ఎంపి ఉత్తమ్**



**నేరేడుచర్లటౌన్ జూన్ 5 ప్రభాతవార్త :** ప్రజలందరు సుభిక్షంగా జీవించే విధంగా గంగమ్మ తల్లి దీవెనలు ఇవా ్వలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్‌ఉత్త ్మ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ దేవత జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, నియోజకవర ్గంలోని ప్రజలు, రైతులు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ ్మ దేవతను కోరుకుంట్తున్నట్లు తెలిపారు. దేవత ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. మొదట పెంచికల్‌దిన్న గ్రామస్థులు, మహిళలు కోలాటాలతో ఎంపి ఉత్తమ్‌కు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, పాలకీడు ఎంపిపి భూక ్య గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమాచినేని కృష్ణయ ్య, తోట శ్రీను, నాగరాజు, వెంకటయ్య, సైదులు, రామకృష్ణ, పెండెం సైదులు, లింగయ ్య, హరిబాబు, బచ్చులకూరి ప్రకాశ్, సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాచకొండ అజయ్, పాండునాయక్, మచ్చ శ్రీను, జంగిలి వెంకటేశ్వర్లు, గజ్జెల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.